Reg. No. 1118

విడివత్రిక అణ్ణర.

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటే మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

ఆంధ్రపత్రిక

315984

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY 7-6-1944 No 58

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

జర్మనీపై రెండవరంగప్రారంభము

ఫ్రాన్సు ఉత్తరతీరాన మిత్రసేనలు దిగినవి

ఫ్రెంచిరేవు పట్టణాలపై ప్రచండ విమానదాడులు

మిత్రసైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన

లండను, జూను 6:

మిత్రరాజ్య సైనికదళాలు ఫ్రాన్సు ఉత్తర తీరంపై దిగినవని అధికారపూర్వక ప్రకటన తెలియజేస్తున్నది.

జనరల్ ఐసెన్ హోవర్ అధ్వర్యంకింద బలీయమైన మిత్రరాజ్య నౌకా విమానదళాల సహాయంతో కాల్బలదళాలు ఈ ఉదయం ఫ్రాన్సు ఉత్తరకోస్తావై దిగినవని మిత్రరాజ్య "సుప్రీం" కార్యాలయ ప్రథమ ప్రకటన తెలియజేస్తున్నది.

శత్రుసేనలతో తీవ్ర సంఘర్షణలు

పశ్చిమ యూరప్‌పై దండయాత్ర ప్రారంభమైనదని జర్మన్ ఓవర్సీస్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

సేనను దింపుతున్న మిత్రరాజ్య నౌకాదళాలను జర్మన్ నౌకలు ప్రతిఘటించినవని కూడా ఇదే ప్రకటన తెలియజేస్తున్నది. మిత్రరాజ్య పారాషూట్ సైనికులు సీన్ నది (ఫ్రాన్సు) ముఖద్వారంవద్ద దిగడంతో పశ్చిమ యూరప్ ఖండంపై దండయాత్ర ప్రారంభమైందని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

ఈ ప్రకటనలో వున్న ఇతర విశేషాలు ఇవి:—

"జూన్ 6-వ తేదీ ప్రాతఃకాలాన సేనను దింపడానికి ఉపయోగించే అనేకనౌకలు, తేలిక యుద్ధనౌకలు సీన్‌నదీ ముఖద్వారానికీ, నార్మండీ తూర్పుకోస్తాకూ మధ్యగా కనిపించినవి.

నార్మండీ ద్వీపకల్ప ఉత్తరాగ్రంపై ఇచే సమయంలో అనేక విమానాలద్వారా పారాషూట్ సైనికులు సైకం దింపబడినారు. మరి కొంతమంది పారాషూట్ సైనికులు దిగడానికి వీలుగా మొదట దిగిన పారాషూట్ సైనికులు విమానాశ్రయాలను పట్టుకోడానికి నియమితులైనట్లు కనిపిస్తున్నది. లీహావ్రీ రేవుపై ప్రస్తుతం ఫిరంగి కాల్పులు జరుగుతున్నవి. సేనను దింపడానికి వచ్చిన మిత్రనౌకలలో జర్మను నౌకలు తలపడినవి. చిరకాలంనుంచి ఎదురుచూస్తున్న పశ్చిమ యూరప్‌పై దండయాత్ర ప్రారంభమైనట్లే కనిపిస్తున్నది."

సీన్ నది ముఖద్వారంవద్ద పారాషూట్ సైనికులు దిగడమేగాకుండా, బలీయమైన మిత్రవిమానదళాలు సైతం కలే, డంకర్క్ ప్రాంతాలపై దాడులు జరిపినవి. జర్మన్ విమానదళాలు మిత్రవిమానాలను ప్రతిఘటించినవి. డంకర్క్‌వద్దగాని, కలేవద్దగాని ఇప్పటివరకు మిత్రరాజ్య కాల్బల దళాలు దిగలేదు."

పారిస్ రేడియో ఇలా ప్రకటించింది:- "నిన్నపగలంతా, గతరాత్రి, బ్రిటిషు అమెరికన్ విమానాలు ఫ్రెంచి భూభాగంపై విధీనిరామంలేకుండా అగ్ని వర్షం కురిపిస్తూనే వున్నది. సాయంత్రం పారిస్ పరిసరాలపై తిరిగి విమానదాడులు జరిగినవి. పారిస్ ప్రాంతంతోపాటు "నోర్" ప్రాంతం, "పాస్‌డీకలే" ప్రాంతం కూడా దాడి జరిగినవి. సౌమూర్ పట్టణంకూడా దానికి గురి అయింది.

కొస్తాకు 12 మైళ్ళ దూరంలో కేసు ప్రాంతానయున్న విహార్వేకు పైరతిగ 30 మైళ్లదూరంలోను దండయాత్ర ప్రారంభించిన మిత్రసేనలకు జర్మనుసేనలకు తీవ్రమైన పోరాటం జరుగుచున్నదని జర్మను న్యూస్ ఏజన్సీవార్త తెలుపుచున్నది.

'అనేకచోట్ల దిగారు !'

సీన్ ముఖద్వారంవద్ద మిత్రసేనలు అనేకచోట్ల దిగినవని బెర్లిన్ రేడియో యీ ఉదయం (6 వ తేదీ) 6-15 గంటలకు బ్రాడ్‌కాస్టు చేసింది.

మిత్రరాజ్య పారాషూట్ సైనికులు నార్మండీలో సముద్రతీరానికి చాలాదూరంలో దిగగలిగినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

2 వ పేజీ చూడుడు

దండయాత్ర సేనాని

దండయాత్ర ప్రారంభించిన సేనలకు జెనరలు మాంటుగోమరీగారు సేనానిగ నున్నారనియు ఈ సేనలలో బ్రిటను, కనడ, అమెరికాదళాలున్నవనియు ప్రకటింపబడినది.

ఈసెను హోవరుగారి బ్రాడ్‌కాస్టు

లండను, జూన్ 6:

రష్యనుల సహకారంతో ఐరోపా విముక్తికై ప్రారంభింపబడిన మహోద్యమంలో నేటిదినం ఐరోపాఖండంపై మిత్రసేనలు దిగడం ఒక భాగమని దండయాత్ర ప్రధానసేనాని జెనరలు ఈసెను హోవరుగారు నేడు బి. బి. సి. ద్వారా ప్రపంచ దేశాలకు ఒక బ్రాడ్‌కాస్టు ప్రకటన గావించిరి. నేడు జెనరలు డిగారు ఫ్రాన్సు ప్రజలకు, నార్వేరాజు హాకను గారు నార్వేప్రజలకు సందేశములను బ్రాడుకాస్టుచేయుదురు. జార్జిరాజుగారు కూడ బ్రాడుకాస్టుసందేశ మొసగెదరని ప్రకటింపబడినది.

ప్రజలకు హెచ్చరిక

ఫ్రెంచి తీరంలో 23 మైళ్ల దూరంలోపుగా వున్న ప్రజలకు మిత్రరాజ్య సుప్రీమ్ కార్యాలయోద్యోగి ఈ రోజున ఒక హెచ్చరికను బ్రాడ్‌కాస్టు చేశాడు. ఈ హెచ్చరిక సారాంశం ఇది: "మీరు చలాకీగా పని చేయడంపై అనేకమంది ప్రాణాలు ఆధారపడివున్నవి. విమానయుద్ధ కొత్త పరిణతిని అందుకున్నది. విమానదాడికి ఒక గంటపూర్వం ప్రతిసారీ మీకు వార్నింగ్ యివ్వబడుతుంది. కరపత్రాలు వేయబడుతవి. హెచ్చరిక వెలువడగానే, ఇల్లువిడిచి 9 ఫర్లాంగులదూరంలోకి వెళ్లిపొండి. రోడ్లకు రైలు మార్గాలకు, వంతెనలకు దగ్గిరవుండకద్దు. గుంపులుకూడకద్దు.

పోప్ ప్రసంగం

సెయింట్ పీటర్ చర్చి ఆవరణలో

రోమ్, జూను 5:

రోమ్‌నగరానికి చెందిన సెయింట్ పీటర్ చర్చిమైదానంలో జరిగిన సమావేశములో పోప్ ఉపన్యసించాడు. భగవంతుడి కృపవల్ల రోమ్ యుద్ధరంగంగా మారలేదన్నాడు. పంచమ సైన్యానికి చెందిన కొంతమంది సైనికులుగూడా ఈ సభలో పాల్గొన్నారు.

ఇటలీ రాజు రాజ్యపరిత్యాగం

అంబర్టో రాకుమారునికి సర్వాధికారాలు

న్యూయార్కు, జూను 5:

ఇటలీరాజు విక్టర్ ఇమాన్యుల్ తన అధికారాలను ఇటాలియను ప్రభుత్వానికి అప్పగిస్తూ ఉత్తర్వుపై సంతకం చేశాడని నేపుల్స్‌నుంచి ఇక్కడికి వచ్చిన వార్త తెలియజేస్తున్నది.

మిత్ర కార్యాలయంలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

తన అధికారాలను అంబర్టో రాకుమారునిపరం చేస్తూ ఇటలీ రాజు విక్టరు ఇమాన్యుల్ ఒక "డిక్రీ"పై సంతకం చేశాడు, సంతకం రాబెలిమో పట్టణంలో జరిగింది. అంబర్టో రాకుమారునికి లెఫ్టినెంట్ జనరల్ హోదా ప్రసాదించ బడింది.

ఇటలీప్రధాని మార్షల్ బడోగ్లియో దీన్ని ధ్రువపరుస్తూ మరొక ఉత్తర్వుపై సంతకం చేశాడు.

రోమ్‌పై సివిల్ మిలిటరీ అధ్వర్యం

లండను, జూను 5:

మిత్రరాజ్యాల తరఫున రోమ్ నగరంపై జనరల్ జెన్సెనెంగా సివిల్, మిలిటరీ అధికారాలను స్వీకరించాడని మెడిటరేనియన్ రంగంనుంచి రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

నగరం చెక్కుచెదరలేదట

మిత్రరాజ్య మిలిటరీ ప్రభుత్వ ప్రతినిధి జనరల్ హ్యూస్ ఇలా తెలియజేస్తున్నాడు: "రోమ్ మొత్తంమీద చెక్కుచెదరలేదనే చెప్పవచ్చు. నీటి సరఫరా గొట్టాలకు టెలిఫోనులకు కొద్దిగా నష్టం కలిగింది పోతే వీటిని త్వరలో మార్మరు చేసుకోవచ్చు. నగరంలో పెద్ద విధ్వంసకార్య ఏదీ జరగలేదు."

రక్షణరహిత రోమ్ సరిహద్దులు

జర్మన్ హైకమాండ్ సందేశం

రోమ్‌ను రక్షణరహిత నగరంగా ప్రకటించే విషయమై జర్మన్ న్యూస్ ఏజెన్సీ ఇలాకూడా తెలియజేస్తున్నది.

"రోమ్‌ను రక్షణ రహితనగరంగా పరిగణిస్తే దానిహద్దులు ఎంతవరకు పొడవో నిర్ణయించి తెలియజేయవలసిందని జర్మన్ హైకమాండ్ మిత్రరాజ్యాలను పోప్ ద్వారా కోరింది. ఆంగ్లో - అమెరికను హైకమాండు ఇప్పటివరకు ఎట్టి సమాధానాన్ని పంపలేదు"

జాసివద్ద 7 రోజుల యుద్ధం

మాస్కో, జూను 5:

జాసీవద్ద టాంకుయుద్ధం ఇంకా ఘోరంగా జరుగుచునే యున్నది. ఇది 7 వ రోజు యుద్ధం. ప్రూతు నదీతీర లోయ ప్రాంతాలకు కూడా వ్యాపించింది. కాల్పేతియను కొండలలోకి వ్యాపించింది. రష్యనుసేనలను చుట్టుముట్టి కక్షేర వ్యూహంలో బంధించుటకు జర్మనులు ప్రయత్నిస్తున్నారు.

హిట్లరే అక్షసేనల నాయకత్వం వహించుచున్నాడు

దండయాత్ర ప్రారంభించిన మిత్రసేనలను ప్రతిఘటించుటకై జరుపబడుచున్న అన్ని కార్యములకు హిట్లరే స్వయంగా నాయకత్వము వహించియున్నారని ఐరోపాదేశాలనుండి రహస్యంగ లండనుకు వచ్చినవార్తల వల్ల తెలియుచున్నదని రూటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

యుద్ధవ్యవహారములందు గొప్ప అనుభవం సంపాదించిన వలంగరు మార్షలులు, మరికొంతమంది నిపుణులను జత్తపర్చుకొని హిట్లరు తన ప్రధాన కార్యాలయమును ఉత్తరఫ్రాన్సుకు మార్చుకొనిరనియు యుద్ధము జరుగు ప్రదేశమునకు సమీపమున నుండుటకై ఈ మార్పు ఉద్దేశింపబడినదనియు రూటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

తన ప్రకటనలో రూథ్ పెట్టుగా గట్టు చెప్పిరి:—ఇటీవల జరిగిన యుద్ధములయందు జర్మనీకి ఎంతో నష్టము కలిగినది. కాని యుద్ధము సాగించు విషయమై జర్మనీకి గల పటుత్వమును ఈ నష్టములు శిథిలమొనర్చినవని చెప్పుటకు వీలులేదు ఇంకను కొంతకాలము తీవ్రమగు పోరాటం సాగింపవలసి యుండును. సంపూర్ణ విజయం కొంతదూరంలో ప్రత్యక్షంగ గోచరమగుచున్నది.

మరల ఒక తరము గడచిన పిమ్మట ప్రపంచాధిపత్యమును సంపాదింప ప్రయత్నించుటకు శక్తిగేని రాజ్యాగమున మింకను జర్మనీని చేయలేరు. భవిష్యత్తులో ఒక నగరమువారుగాని ఒక జాతివారుగాని ప్రపంచాధిపత్యము వహింప అనుకూలమగు పరిస్థితులు లేకుండునట్లు చేయ మిత్రరాజ్యములవారు దృఢ సంకల్పము గావించుకొనియున్నారు.

క్రైస్తవ మతోదయములు ప్రపంచమునందు చిరస్థాయిగా నిలిచియుండుటకై పెక్కుమంది గావించిన గొప్ప త్యాగములకు రోమునగరమునందలి దర్శీలు నిదర్శనములు. ఇట్టి నగరమును పోషుస్థానమగు వాటికనునగరమును స్వతంత్రనగరము లగుట సంతోషకరమగు విషయము అన్ని మిత్రరాజ్యములకు చెరిన సేనలు రోమను విముక్తికై యుద్ధము జరిపియుండుట ప్రత్యేకంగ గమనింపతగిన అంశము. రోమునగరము కేవలము సైనిక ప్రాముఖ్యమను కేంద్రము కాదు అనాదినుండి రోమునగరము అధికారాధిక్యలేలస చిహ్నముగ విరాజిల్లుచున్నది ఒక పైపున సాహసోపేతులగు మన రష్యా మిత్రులు నాజీసేనలకు శాంతి గరపుచుండ, మరియొకవైపున పశ్చిమ ఐరోపాలో అనతికాలంలో దండయాత్ర ప్రారంభింప మన సేనలు సర్వసన్నాహములను ముగించుకొనియున్న ఈ అంత్యానుకూల సమయంలో రోమునగరం మన వశమగుట మిగుల సంతోషకరమగు విషయము.

ముసోలినీ దుష్టపరిపాలన ఫలితంగ ఇటలీ ప్రజల దుస్థితి భరింపరానిదిగ పరిణమించినది. ఇటలీయుద్ధం ప్రారంభమైనది మొదలు యుద్ధకార్యములతోపాటు ఆయా ప్రాంతాల ఇటలీప్రజల ఉద్ధరణకార్యమును కూడ మిత్రమండలిసైనికాధికారులు భరింపవలసియుండెను. ఇప్పుడిప్పుడే అభాస్యులను యీ ఇటలీప్రజలు స్వాతంత్ర్య భావాలతో సంచరించ ప్రారంభించిరి. కాని ఇటలీరాజ్యం భవిష్యత్కాలంలో మరల దౌర్జన్యరాజ్యంగ ఏర్పడకుండునట్లు ఆ దేశపు ప్రజలలో నూతన చైతన్యాన్ని వ్యాపింపచేసిన ఈ వ్యక్తుమంతయు సఫల్యమగును. ఇట్లొనర్చిన ప్రపంచశాంతికి పునాదివేసిన వారమయ్యెదము భవిష్యత్తునందు ఇటలీప్రజలు రాజ్యకాంక్షపరులై దౌర్జన్యరాధసులుగ తయారుగాక మానవ కారుణ్యభావము గలవారై నాగరికతా వ్యాప్తికి కంకణము కట్టుకొనిన పోరాడ్డులుగ నుండెదరని విశ్వసించుచున్నాను.

మిత్రసేన టైబర్ నది దాటినది

లండన్, జూన్ 5: రోమ్‌నగరంద్వారా పురోగమించిన మిత్రసేనలు టైబర్ నదిని దాటుతున్నవని జనరల్ అలెగ్జాండర్ కార్యాలయ ప్రత్యేక ప్రకటన తెలియజేస్తున్నది. ఈ ప్రకటనలోవున్న ఇతర విశేషాలు ఇవి: "పంచమసైన్యదళాలు రోమ్‌నగరాన్ని జూన్ 4-5-వ తేదీరాత్రి ఆక్రమించుకున్నవి. అగ్రదళాలు నగరాన్ని అధిగమించి టైబర్ నదిని దాటుతున్నవి"

ఫ్రాన్సు రేడియో ఇలా ప్రకటిస్తున్నది. "రోమ్‌నగరంనుంచి పలాయనం సాగించిన జర్మన్ సేనలు టైబర్ నది ముఖద్వారం మొదలు ఇటలీ రాజధాని (రోమ్) వరకు టైబర్ నది ఒడ్డును పూర్తిగా ఖాళీచేసినవి. ఓస్టియా రేవునుకూడా జర్మనులు వదలివేశారు"

'మహాసంగ్రామం ప్రారంభం'

రెండవరంగాన్ని గురించి జర్మన్ మిలిటరీ వ్యాఖ్యాత కెప్టెన్ లడ్విగ్ విమర్శ

పశ్చిమ యూరప్‌పై ప్రారంభమైన దండయాత్రనుగురించి జర్మన్ న్యూస్ ఏజెన్సీ మిలిటరీ వ్యాఖ్యాత కెప్టెన్ లడ్విగ్ వెర్నర్‌రెయిన్ తన తొలివ్యాఖ్యానములో ఇలా తెలియజేస్తున్నాడు.

"వాళ్లు (మిత్రరాజ్య సైనికులు) వస్తున్నారనేనినాదం చేస్తూ ఉత్సాహభరితులై జర్మను సైనికులు గత యుద్ధంలో యెదుర్కొన్నారు. జర్మనీకి, బ్రిటను, అమెరికాలకూ మధ్య మహాసంగ్రామం ప్రారంభమైంది. పశ్చిమ యూరోప్‌పై మిత్రసేనలు దిగడం ప్రారంభించినవి. మిత్రసేనలు దిగనున్నవనగానే జర్మను సేనలలో "వాళ్లు వస్తున్నారు" అనే నినాదం తీగి ప్రారంభమైంది. దండయాత్ర ఇప్పుడే ప్రారంభమైంది కాబట్టి, భావి యుద్ధ పరిణామములను గురించి చెప్పడంకష్టం జర్మను సైన్యం మిత్రసేనల ధాటిని ఏకాగ్రచిత్తంతో ఎదుర్కొంటున్నదని మాత్రం చెప్పగలుగుతున్నాను. యుద్ధంలో, ఆయుధబలానికి, అంగబలానికి ఎంత ప్రాధాన్యం వున్నదో, నైతిక సూత్రాలకు కూడా అంతే విలువ వున్నది.

రెండవరంగం ప్రారంభం కావాలనే జర్మన్ సైనికులు సర్వదా కోరుతున్నారు. తమ నైతికబలాన్ని ప్రదర్శించాలనే వాంఛే ఇందుకు కారణం. "అదుగో వాళ్లు (మిత్రసైనికులు) వస్తున్నారు. వారు రావడం మంచిదే," అన్న రెండుముక్కలూ జర్మనుల ఆశలను ఆశయాలను వ్యక్తపరుస్తున్నవి.

అమెరికన్ నౌకలు విమానాలు పాల్గొంటున్నవి

లండను, జూను 6:

అమెరికన్ యుద్ధనౌకలు, అమెరికన్ నౌకారక్షణ విమానదళాలు ఫ్రెంచితీరంపై మిత్రసేనను దింపడంలో పాల్గొంటున్నవి.

ఆర్డిస్సురేడియో సోమవారంరాత్రి ఇలా ప్రకటించింది. "రోమును ఉత్తరంగా ఐరోగమనం సాగిస్తున్న శత్రుసేనలను మిత్రదళాలు వెన్నంటి తరుముచున్నవి. శత్రువులో తిరిగి తలపడాలన్నదే ఈ మిత్రసేనల లక్ష్యం. కోస్తా ప్రాంతంలో బ్రిటిష్ సేనలు టైబర్ లోయపైకి పురోగమిస్తున్నవి."

అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధి సోమవారం మధ్యాహ్నం ఇటలీనుంచి ఇలా ప్రకటించాడు. "పంచమసైన్య దళాలు టైబర్‌నదిని పెద్ద పెట్టున దాటుచున్నవి. జర్మన్ సేనలను వెంటబడి తరుముచున్నవి. గాని, ఇప్పటివరకు తీవ్రమైన సంఘర్షణేదీ జరగలేదు"

రోమ్ ఉత్తరదిశను తప్పించుకు పోవడానికి తెస్సెలరింగ్ సేనలు విశ్వప్రయత్నం చేస్తున్నవి. జర్మన్ కాన్వాయ్‌పదాలరోరహదారులు కిటకిట లాడుతున్నవి. మిత్రదాడుల ఫలితంగా ఈ కాన్వాయి దళాలు విపరీతం గా నష్టపడుతున్నవని ఇటలీ రంగంనుంచి రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

జనరల్ మార్క్ క్లార్క్ ఇలా ప్రకటిస్తున్నాడు:

"జర్మను సైన్యంలో అధికభాగాన్ని ఇటలీరంగంలో నాశనం చేసివేశాము. బీచ్‌హెడ్ రంగంలో ప్రతిఘటిస్తున్న 14 సైన్యం ఘోరనష్టాలను పొందింది. శత్రుదళం ఇక పోరాడగలదా అనేది సందేహాస్పదమైన విషయం.

(2-వ పేజీ చూడు)

రైతులకు విజ్ఞప్తి

బందరులోని మా దిగువ రైసుమిల్లులలో ధాన్యము ఓయ్యము చేయుటకు బస్తా 1-కి 0-6-0 చొప్పున మిల్లువాజీ చేయుదుము. నూరుబస్తాల ధాన్యమునకు 164 పౌనులు కల 72 బస్తాల ఓయ్యమునకు దిగుబడి తక్కువ వచ్చిన ఎడల మదరాయిర్యగలవారము. రేషనింగు ఆఫీసరుగారికి గాని, గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారికిగాని చెలామణి చెయ్యగలసిన ఓయ్యపు కంట్రాక్టులకు ఫ్యాక్టరీలకు చేరసంచి గాక కుచుములు రూ 11-2-0 ఫిల్లీ భోగం రూ 11-8-0 కు చొప్పున నస్తూ కంట్రాక్టులు రైతుల తరఫున చలామణి చేయుదుము. ఇతర సౌకర్యములకు వివరములు ఫ్యాక్టరీలలో తెలుపబడును.

(1) శ్రీ దత్తకాపరమేశ్వరి రైసుమిల్లు (2) మాచేటివారి రైసుమిల్లు (3) ధనలక్ష్మి రైసుమిల్లు (4) జయలక్ష్మి రైసుమిల్లు (5) టిడా రైస్ అండు ఆయిల్ మిల్సు (6) వేమగోపాల కృష్ణ రైసుమిల్లు.

బందరు. 4-6-44.

WANTED

WANTED 300 CANDIDATES desirous of jobs in Railways. Monthly Scholarship & Uniform. Rail fare paid. Apply with stamp to:- The Superintendent, Railway Training School, Ambala City.

RAJA LAKHAMAGOUDA LAW COLLEGE, BELGAUM.

REOPENS ON JUNE 20. The college is affiliated to the Bombay University. Students that have passed Intermediate Arts, Science or Commerce Examinations of recognised Universities are admitted to the 1st LL. B. class. The LL. B. course extends over 2 years only.

Eminent Lawyers on the staff well equipped library, healthy surroundings, personal attention, Decent hostel arrangements Tutorial guidance, separate messing arrangements for South Indian students and peaceful and congenial atmosphere are some of the unique features of this college. Food charges moderate.

45, Thalakwadi, Belgaum. | G. H. KELKAR, Principal.

కావలెను

ఒక లంకాషైర్ లేక కార్నిస్ బాయిలర్ 20' × 6' సైజు, 100 మొదలు 125 పౌనులు ప్రెజరు- మంచి స్థితిలో నున్నది కావలెను. వివరములకు:—కృష్ణా మిల్సు, ఆదోని.

లేతు అమ్మకము

కొద్దిగా మాత్రమే వాడినది. క్రొత్తదిగా వున్నది. 10 అ॥లు పొడవు 8 అం॥లు సెంటరు. 12 అం॥ బెడ్, ఇంగ్లీష్ సెల్ఫు ఆక్టింగు, స్కూల్ కటింగ్ సాలిడ్, గేర్సు, కోక్ కాంటరు, పేస్ ప్లేట్, డాగ్ చక్, సెంటర్ చక్ గాప్ బెడ్ వగైరాలతో పూర్తిగా అమ్మబడును. వివరములకు: కృష్ణా మిల్సు, ఆదోని.

నోటీసు

కోర్టాఫ్ వార్డుసు మేనేజిమెంటులో నున్న విశాఖపట్నంజిల్లా సాలూరు యెస్టేటుయిలాకా ఫారెస్టుసేట్లు సంతలున్న త్తన్న 1354 ఫసలీకి సాలూరు సమస్థానం మేనేజరువారివలన 15-6-44 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు మక్కువ మకాములోనున్న 19-6-44 తేదీని మధ్యాహ్నము 3 గంటలకు సాలూరులోను వేలం వేయబడును గాన కావలసినవారు వచ్చి పాడవచ్చును. వివరములకు యస్టేటు మేనేజరు సాలూరు అని వ్రాయవచ్చును.

సాలూరు యెస్టేటు, సాలూరు 6-6-44 } యం. ఏ. రహీమ్, మేనేజరు.

కౌండరు

దేవస్థానం సత్రములు, యితర బిల్డింగులు, మంచినీటి - పంటచేరువులు మరమ్మతులనిమిత్తం సీల్డు టెండర్లు 30-6-44 తేదీలోగా కావలెను. మరమ్మతులు స్వభావములున్నూ, టెండర్లనుగురించిన నిబంధనలున్నూ, ప్లాన్లు, యెస్టిమేట్లను గురించిన యావత్తు వివరములున్నూ, దేవస్థానం ఆఫీసులో శెలవుదినములలో తప్ప ఉదయం 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపుగా తెల్సుకొనవచ్చును.

దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల ఏజెన్సీ, గోదావరిజిల్లా 3-6-44 } లంక లక్ష్మణస్వామి, బి. యస్. మేనేజరు, డి. టి. దేవస్థానం.

ప్రకటన

మల్లాది సత్యలింగం నాయకరుగారి చారిటీసుకు ఏలూరుతాలూకా, పెదపాడు గ్రామంలోగల య 14 98 సెంట్లు జమీందారీ జిరాయితీభూమిన్నీ కొత్తపల్లి గ్రామములోగల జిరాయితీభూమి య6-98 ట్టున్న చారిటీసుకు గల సరుకు సంబంధబాధ్యతలతో 25-6-44 తేదీని సాయంకాలం 6 గం॥లకు కాకినాడలో చారిటీసు ఆఫీసునందు క్రయముపు బహిరంగంగా వేలువేయుదురు. గాన ఈ భూములు పొడవుచిన ఆసామీలు ఆరోజున హాజరై పాడుకొనవలెను. స్వయముగా రాజాలనివారు సీలుకవరులో యీదినమ ఆధ్రసుకు పైతేదీలోగా టెండర్లు పంపవలెను. ఈ భూములు స్వాధీనంపర్చేరాబాధ్యతలు భరించుదాన్లే వహించవలెను. తదితరము మూడవ ఆఫీసు వారి తెలుసుకోవలెను.

కాకినాడ 3-6-44 } పట్టమట్ట శేషగిరిరావు, మేనేజరు.

"లివరైన్"
పిల్లల కడుపులో బల్లపాదు

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ 1944 సం॥ జూన్ 7 బుధవారం

బు॥ ప్ర రా 12 36 త్రీ ప 2-22 వర్జ్యం లేదు.

బ॥ ద్వితీయ జూన్ 8 గురువారం

సు॥ ద్వి రా 11 20 మూ ప 2-4 వర్జ్యం ప 12-29 మొ వ రా 11-22 మొ 12-55 కు

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ బుధవారము

విజయప్రస్థానం

రోమ్ నగరపతనవార్త దిగంతములం దింకను ప్రతిధ్వనించుచునే యున్నది. మిత్రరాజ్యముల కత్యంత శుభావహమగు నీసమయమునసే, ఆంగ్లదేశమునుండి మిత్రసేనానివహములు మహాప్రస్థానమొనర్చి, ఫ్రాన్సు ఉత్తర తీరముపై దిగుటకు ప్రారంభించినవి. ప్రపంచమంతయు నెరురుచూచుచున్న రెండవ రంగమును, ఐరోపా దేశముల నాక్రమించియున్న జర్మనీపై ప్రత్యక్షమగు దండయాత్రయు ప్రారంభమైనది. దీనితో అయిదేండ్లుగ ప్రపంచమంతను విహ్వల మొనర్చుచున్న ఐరోపా మహాసంగ్రామమున, తుది అధ్యాయ మారంభమైనది.

రోమ్‌నగరమును మిత్రసేనలు ఆక్రమించుటతో, ఇటలీయందు ఇంచుమించు సగభాగము మిత్రసేనల స్వాధీనమైన దని చెప్పవచ్చును. ఒక విధముగ, ఇకమీద, ఇటలీ ఉత్తరభాగము నాక్రమించుటకు సాగింపవలసిన పోరాటము, వెనుకటి యంత కష్టసాధ్యముగ నుండకపోవచ్చును. రోమ్‌నగరము ఇటలీదేశమునందలి రస్తా లన్నిటికిని కేంద్రము. ఇచటనుండి ఇటలీయందలి ప్రతిప్రాంతమునకును చక్కని బాటలు రైలుమార్గములు గలవు. అందుచే నీనగరప్రాంతమును కేంద్రముగ నొనర్చుకొను మిత్రసేనలు, శత్రులపై విజృంభించి పురోగమించుట కపూర్వమగు సౌకర్యములు గలవు. రోమ్ ప్రాంతమునందలి విమానాశ్రయములనుండి, మిత్రవిమానములు ఉత్తర ఇటలీప్రాంతమునందలి శత్రుస్థావరములనే గాక, ఫ్రాన్సు, ఆస్ట్రియాప్రాంతములందలి శత్రుకేంద్రముల గూడ నిరంతర అగ్నివర్షములకు గురిచేయగలవు.

యుద్ధ వ్యూహములకు కీలకమగు ఇట్టి నగరమును, నాజీసేనలు, ఎక్కువ ప్రతిఘటన లేకయే వదలివేయుట విచిత్రముగ కనుపింపవచ్చును. కాని, రోమ్‌నగరము యొక్క ప్రాచీన నాగరికతను పరంపరకై క్రైస్తవ ప్రజాబాహుళ్యమున కనగరముపై గల పూజ్యభావమును జ్ఞప్తియందుంచు కొనిన యెడల ఇది దాశ్చర్య మెద్దియు గనుపింపదు. మరులోని అధికారమునం దున్న రోజులలో గూడ రోమును "అరక్షిత" నగరముగ ప్రకటించి మిత్రవిమానదాడులకును, యుద్ధ చర్యలకును గురికాకుండ చేయు నుద్దేశమును సూచించిరి. క్రైస్తవ మతపీఠాధిపతి యగు పోపు, మొన్నరోమ్ నగరమును సంగ్రామ చర్యలకు గురి చేయవల దని ఉభయపక్షములకును విజ్ఞప్తి యొనర్చెను. నాజీనాయకులు తుది క్షణమున, రోమ్‌నగర ప్రాంతమున పోరాడకుండ వెనుకకు ఉపసంహరించుకొనుటకు నిశ్చయించుకొనుటకా విజ్ఞప్తియే చాలవరకు కారణమై యుండుచో, ఆశ్చర్యముండదు. కాని ఐరోపాపై మిత్రరాజ్యముల దండయాత్రను గురించి భయపడుచున్న నాజీ నాయకులు ఇటలీ రంగమునకు తగినంత బలముల సంపజాటకపోవుట గూడ కొందవరకు కారణముగావచ్చును. ఏ కారణముచే నైన నేమి అత్యంత ప్రాచీనమగు నీ మహానగరము యుద్ధాగ్ని జ్వాలలచే భస్మీపటలముగాకుండ తప్పించుకొను టెంతయు శుభావహము.

ఒక్క యుద్ధవ్యూహ దృష్టియందేగాదు, ఇతర విధముగ గూడ రోమ్‌నగరాక్రమణ మిత్రరాజ్యముల సంపూర్ణ విజయమును సమీప మొనర్చును. నాజీ జర్మనీకి కుడిభుజముగ నున్న ఫాసిస్టు ఇటలీ పతనము దీనితో, ఇంచుమించు పూర్తియైనది. విక్టర్ ఎమాన్యుయల్ రాజు రాజ్యపరిత్యాగమొనర్చుటతో ఇటలీయందలి సమస్తపక్షములవారికి సమ్మతమగు నూతన ప్రభుత్వమును నెలకొల్పుకొనుటకు అవకాశ మేర్పడెను. ఇటలీ ప్రజలందరు మిత్రరాజ్యములకు బాసటయై నిలచుట కికనెట్టి ఆటంకమునుండదు. జర్మనీ నాశ్రయించుకొనియున్న ఇతర ఐరోపా రాజ్యములకును, జర్మను ప్రజలకును ఈసంఘటన దిగులు గొల్పకమానదు. రోమ్‌ను రక్షించజాలని నాజీసేనలు, మిగిలిన దేశముల నేమాత్రము కాపాడగలవు. ఐరోపాపై మిత్రబలముల దండయాత్రను ఏమాత్రము నిలువరింపగలవు. నేడు రోమ్‌నగర ప్రవేశము కొలదినెలలలో బర్లిన్‌నగర ప్రవేశము.

లండనులో భారతీయ శిల్పప్రదర్శనం

లండన్, జూన్ 5:

లండన్‌లో ఆల్బర్టు కట్టడాలకు మందిరంలో భారతీయ శిల్పకళా ప్రదర్శనం లేడ్డిప్రారంభమగును. దీనిని సుప్రసిద్ధ బ్రిటిషు చిత్రకారుడగు అగస్టస్ జాన్ గారు తెరుస్తారు. ఈ ప్రదర్శనంలో ప్రదర్శింపబడినచిత్రశిల్పముల కిమ్మకు 10 వేల పౌనులుంటుంది. అచటి ఆంగ్లేయులతోడ్పాటుతో భారతీయులు ఏర్పాటు చేసిన ప్రదర్శనం ఇది. ప్రదర్శనంలో నేపాళమునుండి సయాము, ఇండోచైనా, బర్మా, టిబెటు రాజ్యాలనుండి అనేక శిల్పములు వచ్చాయి. ఈ ప్రదర్శనమునకు భారతీయస్త్రీలు పురుషులు అహోరాత్రులు పహరాయిస్తున్నారు. గాంధారశిల్ప నిర్మాణములు కొన్ని క్రీస్తు శకము 2 శతాబ్దాలనాటివి కలవు.

16, 17 శతాబ్దములందు నేసిన వస్త్రములు కొన్ని యిచట ప్రదర్శించబడెను.

భారతదేశంలోని క్షామబాధితుల సహాయార్థంగా యీప్రదర్శనంవల్ల వసూలు వచ్చినపైకం ఇండియాకు పంపబడును.

అహమదాబాద్ బట్టలు: వర్తకులకు హెచ్చరిక

బొంబాయి, జూన్ 5:

జిల్లా మేజస్ట్రేటు అనుమతిలేనిదేగాని, లైసెన్సులేనిదేగాని అహమదాబాద్‌నుంచి నూలుబట్టలుగాని, సిల్కు బట్టలు గాని, ఇతర నూలువస్తువులు ఏవికాని తీసుకుపోరాదని బొంబాయి ప్రభుత్వంవారు హెచ్చరిస్తున్నారు. పదిపౌన్లు మించకపోతే భయంలేదు.

జరిమానాలు

బొంబాయి, జూన్ 5:

సతారా జిల్లాలోని పటన్ తాలూకాలో ఏహీగ్రామంపై 2500 రూపాయల సామూదాయక జరిమానా పడింది.

శ్రీ సాలేగారి అరెస్టు

పూనా, జూన్ 5:

అనుమతిలేకుండా బహిరంగసభ జరుపదలచినందులకు పూనా కాంగ్రెసు ప్రముఖుడైన శ్రీ వి వి సాలేగారు ఇవాళ సాయంత్రం భా. ర. 124 సెక్షను క్రింద అరెస్టు చెయ్యబడ్డారు.

లీగ్ ఆరోపణలకు పంజాబ్ ప్రధానిజవాబు

యూనియనిస్టుపార్టీ ఎన్నటికీ నామరూపరహితం కాదు

సిమ్లా, జూన్ 5:

'నన్ను లీగునుంచి తరిమెయ్యటానికి కార్యాచరణ సంఘంవారు యుక్తియుక్తమైన కారణాలు చెప్పారు. వారంతా జిన్నాగారి బంటు, ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా ఎల్లాపోతారు? జిన్నాగారు ఒకనాడు ఒప్పుకున్న ఒడంబడిక - ఆరు సంవత్సరాలు అమలునందున్న ఒడంబడిక సందర్భంలో ఆయన ఆడిపించినట్లు నేను ఆడనందుకే నాకీ ప్రతిఫలం - అంతకన్న వేరుకారణ మేమీ లేదు.' అని పంజాబ్ ప్రధాని మాలిక్ ఖిజర్ హయత్ ఖాన్ గారు ప్రకటిస్తున్నారు.

వారితీర్పు నాకేమీ వింత గొల్పలేదు. 'నిన్ను లీగునుంచి తరిమేస్తాను. కబడ్దార్, అని జిన్నా ఫోనుపై పురమనే వుంటాడు. అన్నంతా జరిపించి తీరాడు. నాగోడేమీ వినదలచుకోలేదు, వినలేదు. అల్లాఉట్టప్పుడు నేను ఢిల్లీ వెళ్లి నా ప్రయోజనంకూర్చాం జిన్నా-పికెండరు ఒడంబడికను గూర్చి నేను వారిని వేసిన ప్రశ్నలు సందర్భశుద్ధి లేనివట. అసలు ఒడంబడిక లేనేలేదట. లీగు ఎన్నడూ ఆమోదించనే లేదట! సికిందర్ తాను-తన ముఠా అయాచితంగ వచ్చి లీగులో కూర్చుంటామని, అనటంతో యూనియనిస్టు పార్టీ అంతమైనట్లేనట అందులో ఓకాలూ ఇందులో ఓకాలు పెట్టి కూర్చోవటం అప్రతిష్టట భేష్!

1937 అక్టోబరు 27 వ తేదీన పంజాబు రాష్ట్ర ముస్లింలీగు కార్యదర్శి ప్రకటన చూస్తే ఒడంబడిక అనేదీ వున్నదీ లేంది లీగుహర్షించిందీలేందీ తేటతెల్లమౌతుంది. ఇక్కడ లేఖలకు జిన్నావ్రాసిన పీఠిక చూస్తే బోధపడుతుంది. అడపా తడపా జిన్నావ్రాసినలేఖలే అందుకుసాక్షి, ఒడంబడిక ప్రకారం యూనియనిస్టుపార్టీ మతకుల రూపాలు లేకుండా పంజాబులో వ్యవహరించేట్లు బయట లీగుతో మసికు అయేట్లు, ఆ పద్ధతినీ యూనియనిస్టులు అంతా లీగులో చేరారు. ఒడంబడిక లేదంటూ బండెడు విషయాలు కార్యాచరణ సంఘంవారు ఎత్తిపొయ్యటమే ఒడంబడిక వున్నదనేందుకు ప్రబలమైన ఆధారం.

లీగులో చేరటంతోనే యూనియనిస్టు పార్టీ నామరూపరహితం ఎన్నటికీ కాదు. కాలేదు. లీగు నిబంధనలో చేర్చలేదని వాదిస్తాన్నా, సదరు అప్పీలు అ. భా. ముస్లింలీగువారి ఎదుట నిలవివున్నా, కార్యాచరణ సంఘంవారి తీర్పు వాటన్నిటిని మొదలంట నరికినట్లయింది. ఆరెండ్లు దానికీ,దీనికీ సంబంధనల్లో గాని,వుద్దేశ్యాల్లో గాని తారతమ్యం కనపించినవారికీ, అదే ఇదీ, ఇదే అదీ అని మమేకంగా పూసుకు తిరిగినవారికీ, అప్రతిభగా ఎల్లా కనిపిస్తోందో అర్థం గాకుండా వుంది. యూనియనిస్టుపార్టీ అవసరం తీరిపోయిందనటంతోనే తట్టు శ్రద్ధంతగ లేసి నా సోదరుడుత్రులతో సంబంధం తెంపుకొని, తిలోదకాలు విడచివస్తే జిన్నాగారు చండశాసనుడై పెత్తనం సాగిద్దామనుకున్నాడు. అది సాధ్యపడలేదు.

ఇక మతాల ననుసరించి పార్టీలుండ రాదని నే ననటం తప్పయింది. పేరు మార్చటానికి నే నంగీకరించకపోవటం నేరమైంది. ప్రజలుదీనికి ఒప్పుకోరని చెప్పటం మహాపరాధమైంది. నేను లీగునిబంధనల నేవిధంగా ఉల్లంఘించానో అగోచరంగా వుంది. హిందూ ఆధిపత్యానికి ఈ పార్టీ తోడ్పడుతోందనటం శుద్ధ అబద్ధం. యూనియనిస్టు పార్టీలోని హిందువులకు ఇంటా బయటా ఎంత ప్రతికూలవాతావరణం వుందో విప్పి చెప్పటమే మిత్రులెవరో శత్రులెవరో అసెంబ్లీ యూనియనిస్టు పార్టీవారే నిర్ణయించుకోవాలిగాని మరొకరి సిఫార్సులతో పని లేదు. హిందూ సోదరుల నమ్మకం ద్రోహం చెయ్యమనటం సహించరానిది. ఆయా రాష్ట్రాల పరిస్థితులనుబట్టి వారి వారి విధానాలు పద్ధతులు తీర్చి దిద్దుకోవాలిగాని బయటివారి ఆజ్ఞల పాలించవలసిన పనిలేదు. ఈ పరిస్థితులలో పేరు మార్చకపోవటానికి నాపట్టుదలలోని వుచితానుచితాలు ప్రజలకే వదిలేస్తున్నాను. అయితే ఒక్కమాట- ఈ వివాదఫలితంగా పాకిస్తాన్ ఏడ నా భక్తి ప్రపత్తులు చలించవని ఘంటాపథంగా చాటుతున్నాను. ఆ లక్ష్యసాధనకై నా సర్వస్వాన్ని అర్పించటానికి వెనుదీయనని విన్నవిస్తున్నాను.

లీగునాయకుని రాజీనామా

లీగు, యూనియనిస్టు పార్టీలవింత స్నేహం సమసిపోయినందుకు అంతా సంతోషిస్తారని, ముస్లింలీగు కార్యదర్శి మియాన్ బషీర్ ఆశ్చర్యంగా రంటున్నాడు. పర్యాడా వాస్తవ్యుడు అడ్వొకేట్ చౌధ్రీ నీమాయూనియనిస్టు వివాదఫలితంగా లీగు రాష్ట్రీయ సభ్యత్వానికి, జిల్లాకార్యదర్శి పదవికి రాజీనామా నిచ్చాడు. యూనియనిస్టుపార్టీమంటి చెడ్డ పేర్లు వున్నా తన నాయకుని బాటను పోయినపేరానారు రాలియారాంగారు అభినందిస్తున్నాడు.

మెరిమా గ్రామంనుంచి శత్రుబల పలాయనం

బిషణ్‌పూర్ రంగాన తీవ్ర సంరంభం

సింహళం, జూన్ 5: కొహిమాకు నాల్గున్నరమైళ్లలో వున్న నాగాగ్రామమైన మెరిమానుంచి శత్రుబల పలాయనంతో కొహిమా అంతా మిత్రవశంగావటం, మణిపూర్ రస్తాన పోవటానికి అరదురా కొండవద్ద యుద్ధతులు సన్నద్ధమౌతూండటం, బిషణ్‌పూర్ రంగాన హెచ్చునంరంభం, ఆరఖాన్ రంగాన ఫిరంగియుద్ధం, మిట్కినాయుద్ధం సాగుతూండటం - ఇవీ ఇవాళ యుద్ధపరిశేషాలు,

ఆగ్నేయఆసియాకమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది: మిట్కినా దక్షిణాన ఘోరయుద్ధం జరుగుతోంది. ఇంఫాల్, ఉఖ్రుల్ రస్తాన, పాలెల్ టామూరస్తాన ఒకకొండను పట్టుకున్నాం. కొహిమా ప్రాంతాల తీవ్ర గస్తీచక్కలు సాగుతున్నాయి. కొహిమా ఈశాన్యాన చాల శత్రుస్థావరాలు మనవశమైనయి. ఆరఖాన్‌లో శీఘ్రగతి ఫిరంగియుద్ధం జరిగింది. గస్తీసేనలు చురుకుగా తిరుగుతున్నయి. కొహిమా వాయవ్యాన శత్రువు వెనక్కు తగ్గాడు. బిషణ్‌పూర్ చుట్టుపట్ల సంరంభం హెచ్చుగావుంది. ఉత్తరాన, వాయవ్యాన శత్రు సంహారం సాగుతోంది.

కొహిమా ప్రాంగణం

కొహిమా వుత్తరాన,తూర్పునా కొంతదూరంపోయినా శత్రువు ఎక్కడా తారసిల్లలేదు. హంటర్సుకొండ, మెక్‌రాబర్టుకొండ, ఇర్సుకొండలనుండి వడివడిగ నిన్న శత్రువువెళ్లిపోయాడు. చర్చికొండనుంచి గూడా తన్నులతినిపోయాడు. బొజ్జాస్ రస్తాపై 4½ మైళ్లలోవున్న మెరిమాగ్రామంలో కొంతకాలంగ బలమైన శత్రుసైన్యం ఒకటుండేది. ఇవాళచూస్తే దాని పత్తాయే దొరకలేదు. ఇంకా తూర్పుకొండల్లోకి పోతే పోయివుండాలి.

ఈ ఉపసంహరణతో కొహిమా యుద్ధంలో నూత్న ఘట్టం ఆరంభమైంది. వర్షాకాలంలో శీతం చేసుకుందామనే ఆశ అడియాస అయింది. అస్సాం బెంగాల్ రైలుమార్గానికి వచ్చిన ముప్పు గూడా అంతర్ధానమై పోయింది. ఇంఫాల్‌కు, నాల్గుదిశలకు పోయే రస్తాల కట్టివెయ్యటమే వాడి ముద్దేశ్యం. అందుకు ముందు జెస్సామీ రస్తాన అడ్డువెయ్యాలి. ఇది గనుక తెరచివుంటే మనం శత్రువు వెనక్కిపోయి హింసిస్తాం. అరదురాకొండ వద్ద పరిస్థితి ఏమీ మారలేదు. ఇక్కడ పెద్ద యుద్ధానికి వాడు సిద్ధంగానే వున్నాడు.

అ. ప్రె. యుద్ధలేఖరి రేమండ్ ఓకెల్లీ ఇల్లా వ్రాస్తున్నాడు: కొహిమా అంతా ఇప్పటికి మిత్రవశం అయింది. అయినా ఈ ప్రాంతాల్లో కొండల్లో వాడు నక్కియుంటాడనేమాట మరువరాదు మోగాంగ్ రంగాన చైనాసేనల వత్తిడి క్రమంగానే వుంది. మిట్కినా ఈశాన్యాన తీవ్ర యుద్ధమౌతోంది. కామేంగ్ ఆగ్నేయాన 5 మైళ్ళలో పెటన్ వద్ద మన్ని వాడు కదపలేకపోయాడు. పట్టాంచుట్టూ అభేద్యమైన వ్యూహాన్ని స్టిల్వెల్ పన్నాడు. "రోం విజయం టోక్యోకు దారి!"

ఆగ్నేయ ఆసియా కమాండు పెద్ద మనిషి ఒకడు ఇల్లా చెప్పాడు. "రోం నగర విజయవార్త మమ్మల్ని దర్శ్మే సంతుష్టాంతరంగుల చేసింది. అటు ఐరోపా అఖండవిజయానికి ఇది తోడు అవుతుంది. ఐరోపా విజయంతో మన చలన్నంతా జపాను పైకి మళ్లిస్తాం. రోం విజయం టోక్యో విజయానికి దారిచేస్తుంది"

బెంగాల్ సహాయనిధిపై నిషేధం

కరాచీ, జూన్ 5:

స్థానికప్రభుత్వ వుత్తర్వు ననుసరించి కాంగ్రెసువారు వసూలుచేసిన బెంగాలు సహాయనిధి ఒకబ్యాంకులో కట్టువడి పోయింది ఇప్పుడానిధిపై నిషేధం తీసివేశారని అధికారులు వుత్తర్వుచేశారు.

కలకత్తా రక్షణార్థులు

కలకత్తా, జూన్ 5:

కలకత్తా అనుపత్రులలో రోగపీడితులైన రక్షణార్థులు ముగ్గురు మరణించారు. 7 గురు కొత్తవారు చేరారు. ఒక్కని బయటకు పంపించారు.

కసూరీబా నిధివసూళ్లు

కలకత్తా, జూన్ 5:

కస్తూరీబాయి స్మారకనిధికి బొంబాయి మేయరు ఒకనిధిని ప్రారంభించాడు. కలకత్తా మేయరుగూడా ఒక విన్నపంచేసి నిధిని పోగుచెయ్యాలని సభవారికి నోటీసు వచ్చిన తీర్మానాన్ని జూన్ 7 వ తేదీన కలకత్తాకార్పొరేషనువారు చర్చిస్తారు.

"త్యాగభూమి"

పాట్నా, జూన్ 5:

త్యాగభూమి అనే తమిళ చిత్రాన్ని బీహార్‌లో ప్రదర్శించరాదని బీహారు గెజెటు ప్రకటన చెబుతోంది.

మహాత్ముని ఆరోగ్యం

వాతావరణం మంచిపని చేసింది

బొంబాయి, జూన్ 6:

గాంధీజీ ఆరోగ్యం కొంచెం కుదుటబడిందనీ, రక్తపుపోటు హెచ్చుతగ్గులు లేకుండా సమంగా దారికి వస్తోందనీ మహాత్ముని వైద్యులు చెప్పారని యునైటెడు ప్రెస్ విలేఖరి తెలుపుచున్నాడు.

రోజుకు 20 గంటలు గతి మంగళవారంనుంచీ మహాత్ముడు మౌనవ్రతం అవలంబించటం మంచి మేలే అయిందనీ, ఈ పూట వదలిపోయేవరకూ అంటే ఈ నెల మధ్యదాకా బహుశః మౌనవ్రతాన్ని సాగిస్తూవుంటాడనికూడ చెబుతున్నాడు.

డా॥ రాయిగారి రాక

మహాత్ముని పరిశీలించటానికి డా॥ బి. సి. రాయిగారు రేపు కలకత్తాలో బయలుదేరి వస్తారు. ఎక్కడికి ఆయన మారుతే బాగుంటుందో అదికూడా నిర్ధారించవచ్చు. మళ్లీ 18 వ తేదీకి కలకత్తా చేరుకుంటారు

మహాత్మునికి మందులు

కొంకిపురుగు వ్యాధినివారణకు

బొంబాయి, జూన్ 5:

మహాత్మగాంధిగారు నేడు శాంతంగా విశ్రాంతి గైకొనిరి. నేడు వారి మౌనదినం.

కొంకిపురుగు వ్యాధినివారణకై మందులు పుచ్చుకొనుటకు ఎట్టకేలకు మహాత్ముంచే వైద్యులంగీకరింప జేయగలిగిరి. రక్తలేమికి టానికులుపుచ్చుకొనుటకుగూడ ఒప్పించిరి

మందు లీచట దొరకనందున బయట నుండి తెప్పించెదరు. అ. ప్రె.

వేరుశనగ, ఆముదం పిట్టుస్వాధీనం

బెజవాడ నూనెమిల్లులపై కలెక్టరు వుత్తర్వు

బెజవాడ, జూన్ 6:

బెజవాడ పట్టంలోని 10 వేరుశనగ మిల్లులలోని పిట్టునంతను స్వాధీనంచేసుకుంటూ కృష్ణాజిల్లా కలెక్టరు భా. ర. నిబంధనలక్రింద నిన్న వుత్తర్వుల జారీ చేశాడు. మూడునెలలసాటు ఇది అమలునందుంటుంది. దానిప్రకారం ఇప్పటున్న నిల్వల విడుదల చెయ్యటానికి వీలులేకపోగా మందుఉత్పత్తికిగూడా ఈవుత్తర్వు వర్తిస్తుంది. ఈ పదిమిల్లులూ రోజుకు 600 బస్తాల చొప్పున పిట్టును ఉత్పత్తి చేస్తయి.

ఎకరువులు అమ్మే 11 మందిపై గూడా స్వాధీనపుటుత్తర్వుల నమలు జరిపి 1110 టన్నుల వేరుశనగ పిట్టును, 1400 ఆముదపు పిట్టును 112 టన్నుల తెల్ల ఆముదపు పిట్టును స్వాధీనం చేసుకున్నాడు. వంటనే వున్న నిల్వలన్నీ జిల్లా వ్యవసాయశాఖాధికారి పరిశీలించాలి. ప్రజాజీవితానికి ఈ సస్యములు అత్యంత అవసరమైనవిగా ఇవి తీసుకోబడినవి.

మహాత్మునికి మందులు

కొంకిపురుగు వ్యాధినివారణకు

బొంబాయి, జూన్ 5:

మహాత్మగాంధిగారు నేడు శాంతంగా విశ్రాంతి గైకొనిరి. నేడు వారి మౌనదినం.

కొంకిపురుగు వ్యాధినివారణకై మందులు పుచ్చుకొనుటకు ఎట్టకేలకు మహాత్ముంచే వైద్యులంగీకరింప జేయగలిగిరి. రక్తలేమికి టానికులుపుచ్చుకొనుటకుగూడ ఒప్పించిరి

మందు లీచట దొరకనందున బయట నుండి తెప్పించెదరు. అ. ప్రె.

పశ్చిమయూరప్ ప్రజలకు హెచ్చరిక

మిత్రరాజ్యాలు ప్రారంభించే దండయాత్రను పశ్చిమ యూరపులోని ప్రజలు సంసిద్ధపడివుండాలని ఉదకుమే హెచ్చరికలు చేయబడినవనికూడా జర్మనుప్రకటనలు తెలుపుకున్నవి. రెండవ రంగ సర్వసేనాని ఐసెనుహోవర్ ప్రతినిధి ఒకడు పశ్చిమ యూరపు ప్రజలకు "అర్జంటు వార్తొంగు" ఇచ్చాడట.

తీరానికి 22 మైళ్లమేరలోపల వున్నవారికి ఈ హెచ్చరిక ముఖ్యంగా ఉద్దేశించబడిందట. బ్రిటిషు, అమెరికను దళాలు దిగుతున్నవనీ, విమానదాడుల ఉధృతానికి ప్రజలు సిద్ధపడాలనీ ఈ హెచ్చరిక ద్వారా తెలియజేశారట. హెచ్చరికలు విమానాలద్వారా కరపత్రాల రూపంలో వెలువడు తుంటాయికూడా ఐసెనుహోవరు ప్రతినిధి తెలియజేశాడని జర్మనుప్రకటన. మిలిటరీ లక్ష్యాలు గల ప్రాంతాలపై దాడులు జరుగబోతున్నవని కరపత్రాలు పడగానే ప్రజలు తమ ఆస్తినియమై బెంగపెట్టకోకుండా ప్రమాదరహిత ప్రాంతాలకు పోవలెనట. రైలుస్టేషనులు మొదలైన చోట కెద్దరుపులు జనం చేరవద్దనికూడా హెచ్చరిక.

ఇటలీ యుద్ధం

1-వ పేజీ తరువాయి

ఇటలీ రాజధానివైపుకి పురోగమించిన మిత్రసేనలు గ్రోటా ఫెర్రాటా, మెలీనా అనే పట్టణాలను సైతం పట్టుకున్నవి. ఇవి ఆల్బానో, రస్సువద్ద వున్నవి; నేమి సరస్సుకు పశ్చిమంగా వున్న రెంజానో కూడా వశపడింది.

అష్టమసైన్యం గత వారంలో 20 మైదులు 83 మైళ్ల వరకు పురోగమించింది. 17 వ రాయల్ ఫిరంగిదళం ఉత్తరాఫ్రికాలో మిత్రసేనలు దిగినప్పటినుంచీ పోరాడుతున్నది. ఏడ్రియాటిక్ తీరం వెంట 400 మైళ్లవరకు శత్రువును తరిమివేయటంలో ఈ దళం సహాయపడ్డది.

600 వాహనాల నాశనం

నిన్న రోమ్‌నుంచి తిరోగమనం సాగిస్తున్న సమయంలో దాదాపు 600 శత్రువాహనాలు నాశనంకావడము, దాదాపు అన్నే మోటారు వాహనాలు పంథభించింది. చాలా శత్రుట్రాంకులు కూడా నాశనమైనవి.

20,000 మంది ఖైదీలు

మే 11 వ తేదీన ఆక్టావ్ సేనాని పంపుయాత్ర ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకు 20,000 మందికిపైగా శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కారు.

యూరపు దండయాత్ర

1 వ పేజీ తరువాయి

దిగిన మిత్రసేనలకు అదనపుసేన సహాయం

నాకా, విమానదళాల ద్వారా సీన్ నదీ ముఖద్వార సమీపంలోని ఆఖాతంలో ఉదయం దిగిన మిత్రసేనలకు సహాయంగా అదనపుసేనలుకూడా దిగినవని జర్మను న్యూసు ఏజన్సీ ప్రకటిస్తున్నది.

లీహావ్రేకు 12 మైళ్లు నైరుతిగా సేన దిగింది

జర్మను "ఓవర్సీస్ న్యూస్ ఏజెన్సీ" ఇలా ప్రకటిస్తున్నది: "లీహావ్రే రేవుకు 12 మైళ్లు నైరుతిదిశగా మిత్రరాజ్య పారాషూట్ సైనికులు దిగారు. అదేసమయంలో నౌకలద్వారా ఓర్నీ నది ముఖద్వారానికీ, సైర్ నదికీ మధ్య మిత్రసేనలు దిగసాగినవి. బలీయమైన మిత్రనౌకలు ఈకోస్తాను ప్రవేశిస్తున్నది. వీటి తాలూకు రక్షణ నౌకలు బాలోన్‌లో వున్నవి.

మిలిటరీ వ్యాఖ్యాత అభిప్రాయం

జర్మన్ ట్రాన్స్ ఓషన్ న్యూస్ ఏజెన్సీ మిలిటరీ విలేఖరి లెఫ్టినెంట్ కర్నల్ ఆల్‌ఫ్రెడ్ ఫ్రాన్ ఓల్బెర్గు రెండవరంగ ప్రారంభాన్ని గురించి ఇలా వ్యాఖ్యానిస్తున్నాడు.

"రెండవరంగం ప్రారంభమైంది. గత వారం యూరప్‌ను ఆవహించిన తీక్షణ వాతావరణం ఇప్పుడు సడలింది. ఉత్తర ఫ్రాన్సుపై మిత్రసేనలు దిగడంతో, రెండవ రంగం—మూడవరంగం అంటే బాగుంటుందేమో!—ప్రారంభమైంది. మిత్రసేనలు దిగినతమాత్రాన పెద్ద దండయాత్రకు ఎంత మాత్రం అంకురార్పణ కాగలదో చూడవలసి వున్నది. ఇది నిజంగా దండయాత్రనే లేక, నాజీసేనలన్నీ అక్కడికి చేరేటట్లుచేసి మరొకచోట దెబ్బతీసి జర్మను హైకమాండును మోసపుచ్చడానికి ఎత్తో చూడాలి."

లీహావ్రే:—చెర్బోర్గ్ రేవుల రెంటి మధ్య సముద్ర, వాయుమార్గాలను మిత్రసేనలు దిగినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటన.

నార్మండీలోతటా వైమానికుల ముట్టడి

నార్మండీ అంతటా మిత్రవైమానికులు దిగుతున్నారు. సీన్ నది ముఖద్వారంవద్ద కూడా వీరు దిగుతున్నారు. సీన్ ముఖద్వారంవద్ద ఆరు భారీ యుద్ధనౌకలు, 20 డిస్ట్రాయర్లు పాల్గొన్నట్ల

పొగాకు పండించు రైతులు వర్తకుల సమావేశము

గుంటూరు, జూను 2:

నిన్న సాయంకాలము గుంటూరు పొగాకు మార్కెటుక మిటి భవనములో పొగాకు పండించు రైతులు, పొగాకు వ్యాపారము చేయు వర్తకుల సమావేశము జరుపబడెను. శ్రీయుత నండూరి ప్రసాదరావు (ఆంధ్రరాష్ట్ర రైతుసంఘపు కార్యదర్శి) గారు అధ్యక్షత వహించారు. శ్రీయుత విపిన ప్రాంతములనుండి రైతులు విచ్చేశారు.

తేనీటివిందుఅనంతరము గుంటూరు పొగాకు మార్కెటుక మిటి అధ్యక్షులు శ్రీయుత కొల్లా వెంకయ్యగారు తమ ప్రారంభోపన్యాసములో, యింతవరకు మార్కెటుకమిటి ప్రజలతో సంబంధము లేకుండ వర్తించినదని చెప్పారు. తాము రైతుల ప్రణాళికవిూద ఎన్నుకోబడ్డారు కాబట్టి ఈ కమిటీని సక్రమమైన పద్ధతుల విూద నడిపించి, దీనివల్ల రైతులకు, వర్తకులకు, ఉపయోగకరముగా నుండునట్లు చూచెదమని చెప్పారు. ఈ తమ ఆశయము సఫలీకృతమగుటకు, రైతులు, వర్తకులు తోడ్పడవలెనని కోరారు. తాము పార్టీ టికెటుమీద ఎన్నుకోబడినను, యితర పార్టీ వారితో సహకారముతోనుండి, ప్రజాసామాన్యమునకు ఈ కమిటి ఉపయోగపడునట్లు చూచెదమని చెప్పారు.

తరువాత అధ్యక్షులవారు (శ్రీయుత ప్రసాదరావు) ఈ సమావేశమును యేర్పరచిన శ్రీయుత కొల్లా వెంకయ్యగారిని అభినందించుచు ప్రస్తుతము పొగాకు మార్కెటు కమిటికి ఎన్నుకోబడ్డ అధ్యక్షులవారు రైతు వర్తకుల ఆశయములను కొంతవరకైనను తీర్చెదరనియు చెప్పారు. వర్తకులకు కావలసిన సదుపాయములు ఈ కమిటివారు చేయుదురని చెప్పారు. మార్కెటు సదుపాయములను ఎక్కువ చేయు విషయములో బొగ్గులు, ఎరువు, పొగాకు పరిశ్రమకు చెందిన వస్తువులను సక్రమమైన ధరలకు అందచేయవలెనని కోరారు. మరియు ప్రభుత్వము నుండి ఈ కమిటీకి మరికొన్ని హక్కులు సంపాదించవలెనని సలహా నిచ్చారు. ఇటువంటి సమావేశములు అప్పుడప్పుడు జరిగి రైతులు, వ్యాపారస్థులు, ప్రజల అభిప్రాయములు తెలుసుకొనుట చాల మంచిదని చెప్పారు.

వ్యాపారస్థుల తరఫున శ్రీయుత మద్దిమృత్యుంజయరావుగారు మాట్లాడుచు, యింతవరకు రైతులకు, వర్తకులకు, ఈ పొగాకు మార్కెటు కమిటీ యే విధమైన సహాయము చేయలేదనియు చెప్పారు కాని ప్రస్తుతము ఎన్నుకోబడిన అధ్యక్షులవారు, కమిటీ సభ్యులు, రైతుల తరఫున ఎన్నుకోబడినందువల్ల, తప్పక ప్రజాసామాన్యమునకు సహాయము చేయుదురని చెప్పారు. ఆరుమాసములలో ఈ పొగాకు మార్కెటు కమిటి తగిన సదుపాయములు ప్రజాసామాన్యమునకు కలిగించుండియేవల, మార్కెటు కమిటి సభ్యులు, అధ్యక్షులు, రాజీనామా నిచ్చుట మంచిదని చెప్పారు.

శ్రీయుత ఎన్నమనేని కోటేశ్వరరావుగారు మాట్లాడుచు, పొగాకు మార్కెటు కమిటి సభ్యత్వమునకు రాజీనామా నిచ్చుటవల్ల ఏమిప్రయోజనములేదనియు, ఉన్నపుక్కులలోనే రైతులకు వర్తకులకు సహాయము చేయవచ్చునని చెప్పారు. రైతుల ఆందోళనవలన యేర్పడిన ఈ పొగాకు మార్కెటు కమిటిని రద్దుచేయు పరిస్థితులు కల్గించుట మిక్కిలి అవమానకరమని చెప్పారు. ఇటువంటి కమిటీలు, జాతీయప్రభుత్వములో ప్రజలకు చాలా సహాయకారిగా నుండునని చెప్పారు.

తర్వాత శ్రీయులు రామిరెడ్డి, వానిలాల గోపాలకృష్ణయ్య పరవస్తు చెట్టి, తదితరులు మాట్లాడారు.

ఈక్రింది ముఖ్య తీర్మానములు ఆమోదింపబడినవి.

కేంద్రప్రభుత్వమువారు ఈ పొగాకు కమిటీకి 5 లక్షల రూపాయిలను అప్పుగ నివ్వవలెనని కోరారు. కేటాయింపబడిన పొగాకుపండించు వర్తకులకు, పొగాకు పరిశ్రమకును మిక్కిలి ఉపయోగకరమైన పద్ధతులతో వినియోగించెదరని తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వమువారు బొగ్గులు, బొగ్గగనులనుండి వచ్చినవతోడనే, పొగాకు మార్కెటు కమిటికి కావలసిన సరుకు పంపిన, ఈ మార్కెటు కమిటీవారు సక్రమమైన పద్ధతులతో కావలసినవారికి రవాణా చేయుచున్నారని తీర్మానించారు.

ఈ విధముగానే ఎలుపు కూడా ఈ కమిటీవారికే పంపవలెనని ఇండియా ప్రభుత్వమువారిని కోరారు. రాత్రి 9 గంటలకు సమావేశము భోజనపు విందుతో ముగిసెను.

వంగ రాష్ట్రంలో అంటువ్యాధుల తీవ్రత

ధనసహాయానికై డా॥ బి. సి. రాయిగారి విజ్ఞప్తి

కలకత్తా, జూను 5:

బెంగాలు రిలీఫుకమిటీ అధ్యక్షులు డా. బి. సి. రాయిగారు క్రింది విజ్ఞప్తి గావిస్తున్నారు:—

వంగరాష్ట్రంలో ఇప్పటికన్నా మునుపల్ల అత్యధిక సంఖ్యాకులు మరణించుచున్నారు. దీనికితోడు అంటువ్యాధులు తీవ్రంగ చెలరేగుచుండుటచే ఈ చావులసంఖ్య మరింత అధికమై పోవుచున్నది. రాష్ట్రంలోని 18 జిల్లాలలో కలరా, మశూచికము ప్రబలంగ వున్నట్లు ప్రభుత్వంవారే అంగీకరించుచున్నారు. రాష్ట్రంలో మొత్తంమీద 2 కోట్లమంది అంటువ్యాధులకు గురియైనట్లు అంచనా వేయబడినది. మశూచికము అధికంగా వ్యాపించుచున్నది. కడచిన ఫిబ్రవరి నెలలో కలరాజాడ్యం కొద్దిగ తగ్గియుండెనుగాని ఇటీవల వివిధ ప్రాంతములనుండి వచ్చిన వార్తలవల్ల పెక్కుజిల్లాలలో కలరా తీవ్రంగ చెలరేగుచున్నట్లు తెలియుచున్నది. కొన్ని నెలలనుండి రాష్ట్రంలో పాతుకొనియున్న మలేరియావ్యాధి తగ్గుచున్నట్లు సూచనలు లేవు.

అంటు జాడ్యములవల్ల బాధపడుచున్నవారికి సరియగు వైద్యసహాయం లభించుటలేదు. ప్రభుత్వ వైద్యశాలల పరిస్థితి కొంతమాత్రము తృప్తికరంగ లేవు. రిలీఫుకమిటీవారి యాజమాన్యమున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 70 వైద్యదవాఖానాలు పనిచేయుచున్నవి. కడచిన 8 మాసాలలో ఈ దవాఖానాలు దాదాపు 13 లక్షలమంది రోగులకు వైద్యచికిత్స గావించినవి. కొన్ని వందలకొలది వైద్యదవాఖానాలను నిర్మించినగాని రాష్ట్రములో వివిధ ప్రాంతము లందున్నవారికి సహాయము నందజేయజాలము. అంతేకాక మందులు దొరకుట కూడ కష్టమగుచున్నది. ప్రభుత్వమువారు 124 వేల పౌండులు క్వినైను మాత్రమే వంగరాష్ట్రమునకు ప్రత్యేకించియున్నారు. కాని కనీసం 230 వేల పౌండల క్వినైను కావలసియున్నది. జిల్లా కేంద్రములందున్న బౌషధసామగ్రిని గ్రామాలలో పనిచేయు వైద్యదవాఖానాలకు సకాలములో అందచేయుటకై తగు ఏర్పాటులు గావించుట అవసరము. గజ్జివ్యాధి ప్రబలియున్నది గాని గంధకం సప్లయి బొత్తిగ లేనందున ఈ రోగనివారణమునుగూర్చి ఆలోచించుటకే వీలులేకున్నది. ఈ పరిస్థితులలో వైద్యదవాఖానాలను నెలకొల్పుటకును, అవసరమగు బౌషధములు కొనుటకును ఉదారవంతులు తగు ధన సహాయమొసగి ఈ జీవకారుణ్య కార్యమునకు తోడ్పడవలయునని విజ్ఞప్తి గావించుచున్నాను.

అ. భా. క్షత్రియసభ

సర్ విజయాగారికి సన్మానం

మోతిహారి, జూను 5:

అ. భా. క్షత్రియమహాసభ 44 వ సమావేశము 4 వ తేదీన అతి వైభవంగా ప్రారంభించబడెను. చక్కగ అలంకరించబడిన వేదిక వద్దకు అధ్యక్షులగు సర్ విజయాగారు వచ్చుసరికి జయధ్వానములు మిన్నుముట్టెను. శ్రీ బాబూ శత్రుమోవర్ధనప్రసాదగారు అధ్యక్షుబాజ్జి వారికి తగిలించి పూలమాల వేసిరి. వందేమాతరం పాటతో కార్యక్రమము ప్రారంభమయ్యెను.

చంపారనుజిల్లా హిందూమహాసభవారు, స్థానిక సంస్కృత కళాశాలవారు సర్. విజయాగారికి సన్మానపత్రములను చదివిరి.

బాబూ సత్రోమార్షను ప్రసాదగారి స్వాగతోపన్యాసానంతరం సర్ విజయాగారు ఒక గంటసేపు ఇంగ్లీషులో అధ్యక్షోపన్యాసము నొసంగిరి. సభకు కొందరు ముస్లిములు గూడ వచ్చిరి.

తీర్మానాలు

సభలో ఏకగ్రీవంగా గావించబడిన తీర్మానాలలో కస్తూరిబాయిగాంధి మరణమునకై విచారం తెల్పుచు నొకటి గలదు. జెయిళ్లలో నున్న నాయకులను విడుదల చేసి, ప్రతివారిని నిష్పాక్షిక న్యాయస్థానంచే విచారణ చేయించాలి. జాతీయ ప్రభుత్వం స్థాపించుటకు అన్ని పక్షములతో రాయబారములు జరపాలి. రాజపుత్రులకు ప్రత్యేకంగా నొక సైనిక పాఠశాల స్థాపించవలెను- అని ప్రభుత్వంవారిని కోరుచు, అందుకు తగిన కృషిచేయు సర్ విజయాగారు కోరబడిరి. నేడు సభలో పలువురు క్షత్రియ నాయకులు లపన్యసించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు వందనమర్పిల చుటతో సభ యజ్ఞప్రదంగా ముగిసింది.

సర్ విజయా ప్రయాణం

అధ్యక్షులగు సర్ విజయాగారు రాత్రి పాట్నామీదుగ రాజమండ్రికి పోయిరి. ఆవట 11 వ తేదీన ఆంధ్రమహాసభ కార్యకర్తగునకు అధ్యక్షత వహించెదరు.

మదరాసు విశ్వవిద్యాలయము

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపూరు జిల్లాలలోని కేంద్రములలో జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్షలయందు తుత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఈ దిగువ ప్రకటింపబడినవి

12016 17 20 to 25.
12026 27 29 to 34 36 37 39 to 51 56 61 64 67 71 74 75 76 78 to 90 94 98 99.
12100 03 04.
12116 18 19 22 to 25.
12129 30 33 34 38 42 43 45 49 50 52 58 59 61 to 63 69 71 72 76 77 80 83 84 86 88 91 92 93 95 96 98 99.
12200 to 17 19 20 24 to 27 32 37 44 to 46 48 49 51 52 56 58 60 64 70 79 80 81 87 89 94 95 99.
12301 03 to 09 12 to 14 16.
12319 20 22 to 24 26 to 29 32 33.
12336 to 40 42 44 47 to 49.
12350 54 57 58 60 to 62 64 66 67.
12373 75 78 85 87 88 90 93 96 98.
12402 to 04 06 08 to 14 16 to 19.
12423 26 31 32 34 35 37 to 41 43 44 46 48 49 51 53 54 56 58 59 62 64 65 70 72 76 78 80 81 82 86 96 97.
12502 10 13 to 21 24 30 to 32 34 36 to 39 41 44 46 49 50 52 53 55 56 58 60 62 63 66 to 69 72 73 75 to 84 94 95 97 98 99.
12601.
12602 03 05 to 17.
12618 19 21 to 24 28 30 33 34 35 37 to 39 41 42.
12644 46 to 56.
12657 59 to 64 66 to 73.
12677 78 81 84 85.
12686 89 92 to 98.
12702 08 07 to 13.
12714 15 24 25 29 34 to 38.
12744 46 51 54 to 58 62 66 to 70 73 75 to 78.
12781 94 99.
12801 05 06 09 11 12 14 15 17 22 25 30 31 32 36 38 to 41 43 45 55 57 to 60 62 65 to 67 70 72 77 79 to 82 85 88 to 91 93 94 98.
12900 02 03 08.
12914 16 18 to 20 26 27 32 34 36 37.
12938 to 46 48 to 51 53 54 56 59 to 64.
12968 to 71 74 to 77 79 80 81 83 85 to 90.
12998 99.
13001 07 09 to 11 13 to 15 17 to 21 24.
13025 to 43 46 49.
13050 53 56 60 65 to 77 79 to 85 87 88 90 93 95 to 99.
13100 01 02.
13107 21 32 to 34 36 38 39 46 to 48 53 55 to 57 59 61 to 63 67 to 69 71 74 75 77 79 82 85 to 87 90 92 94 97 to 99.
13200 01 02 04 to 07 18 19 20 22 23 24 to 29 31.
13236 38 40 to 42 48 to 58 60 62 63 65 to 69 71 72 74 75 76 78 to 82 84 87 89 to 93 95 97 98.
13300 01 to 03.
13307 09 to 11 13 15.
13322 23 25 to 27 29 31 33 34 36 38.
13347 50 to 52 55 58 60 61 63 to 68.
13370 72 74 to 77 80 to 82 85 to 93 95 97 99.
13400 03 04 06 to 09 11 12 14 16 to 20 22 23 25 27 29 30 32 to 35 40 44 to 46 48 to 51 53 to 56 58 to 61 63 to 65.
13466 to 83 85 87 89 90 91 93.
13495 to 98.
13500 to 03 05 07 08 10 to 21 22 24 25 29 to 31 33 36 to 38 41 to 44 46 to 48 53 54 61 62.64 65 67 to 69 72 to 74.
13578 80 to 86 88 to 93.
13595 96.
13600 02 to 05.
13608 10 11 14 to 18 20 21 24 to 26 34 35 37 40 41 46 48 49 52 54 56 58 to 77 79 81 83 84 86 88 to 90 95 to 99.
13700 02 to 05 07 to 10 12 to 14 16 to 18 20 22 to 25 27 30 to 34 36 38 to 42 44 to 47 48 to 60 62 to 69 70 71 73 to 79 81 to 91.
13797 98.
13811 15 16 22 23 25.
13830 34 36 39 to 44 46 48 49 52 55 to 60 63 64 66 67 69 to 71 73 to 84 86 to 94 96 98 99.
13900 to 03 05 to 07 10 11 13 15 to 18 21 to 29 31 34 36 to 50 52 to 60 70 73 to 75 79 83 85 to 89 92 93 96 97 to 99.
14000 02 03 05 to 10 12 to 18 20 21 23 to 28 32 34 35 36 38 41 to 43 45 to 47 51 52 54 55 59 61 62 65 66 69 to 72 74 76 to 78 80 81 83 to 94 96 to 99.
14101 to 03 06 08 09 12 to 19 23 to 25 27 28 to 31 33 35 36 40 to 42 44 to 55.

మదరాసు రేడియో

జూన్ 7 బుధవారం

(వి. ఫు. యం. 211 మీ.) ఉ॥ 8-30: గుంటపల్లి రామమూర్తి నాగస్వరం. మ॥ 1-0 డి. హాలాస్యాం. 2-10 కె. సి. జయం. 3-0 ఎస్. వి. యస్. నారాయణదాసు. 4.30 శ్రీలత ఇంగ్లీషు. 5-30 గు. రామమూర్తి. 7-10 డి. హాలశ్యాం. 7-45 చేసువదాక్కాలు. 8.0 చదువంతి నరసాజను. 8-30 అదుపట్రిక.

మదరాసు 2. (మీ 49.80) ఉ.7-30 నుండి 5-30 వరకు మదరాసు 1 లో వలె 6-10 కీచకవధ, యక్షగానం 7-10 గ్రామోఫోనులు. 9-20 ప్రయాగశాస్త్రి - రాదువాడు కీర్తనలు. 9.45 రాజం పుష్పవనం.

మదరాసు, జూన్ 6:

మదరాసు సూబాధరలు: మధురమిల్లుల

నెం. 20 బోరా 10 పా ఉ.		14-12-0.
నెం. 12½ ఆర్. కె.	..	11-10-0.
నెం. 20½ బంబోంబియా	..	14-3-0.
నెం. 40 రాచులేడు 3	..	21-2-0.
నెం. 40 పొదుముందర	..	21-2-0.
నెం. 60 కొచ్చిన్ 5-పా		21-2-0.
నెం. 80 ఇతర రకాలు	..	29-3-0.
నెం. 100 పదుమీరో	..	39-4-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 5:

న్యూయార్కు ప్రత్తి: జూలై 21.05/21-05 అక్టోబరు 20.43/20.44: డిసెంబరు 20 19 20.19 జనవరి 20.13/20.13 మార్చి 19.92/19.94 మే 19.72/19.72 మిడ్లింగ్ హోదు 22.00

జూలై	(గరిష్టధర)	20 09
	(కనిష్టధర)	20-87

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20 00
నిన్న ..	20.88
నేటి ముగింపు వెల	21.05
నిన్న ..	20.90

బొంబయి ధరలు

బొంబయి, జూన్ 6:

జరిలా ప్రత్తి	నిన్న సాయంత్రం	నేటిదుగ్యాన్నం
జూలై	421-4	420-12
సెప్టెంబరు	432-12	433-4
బెంబి హోదరు	135-12	134-4
.. పెటిట్సెంబుబుబుపాడా	134-6	133-4
బంగారు హోదరు	74-7-6	73-14
.. పెటిట్సెంబుబుబుపాడా	74-7-6	73-13
నవరసు	51-5	51-0

ఇది ప్రాస్పెక్టస్ కాదు.

"దేశరక్షణ నిబంధన 94-ఎ క్రింద పేర్లు జారీచేయుటకు కేంద్రప్రభుత్వమువారి యంగీకారము పొందదమైనది. అట్లు యీఅంగీకారము నిచ్చినందువలన ఏ ప్రణాళికయొక్క ఆర్థికసౌష్ఠవమునుగురించిగాని వానిని గురించి తెలుపు ప్రకటనలయొక్కయు, అభిప్రాయములయొక్కయు యదార్థతలను గురించిగాని ఇండియాప్రభుత్వమువారు యెట్టివాద్యతను వహించరని ముఖ్యముగా గమనించవలసియున్నది."

ది భారత లక్ష్మీ బ్యాంక్, లిమిటెడ్.

(స్థాపితము: 1929) బందరు బ్రాంచీలు:-గుడివాడ, నరసాపురం.

6,500 ఆదనపు సాధారణ వాటాల జారీచేయుటను గూర్చి

రూ. 100/- లు విలువగల 6,500 వాటాలు యిప్పుడు జారీచేయబడుచున్నవి. వివరములకు మాకు వ్రాసిన బడయగలరు. పేరులిస్టు ది 15-6-44 గాని అంతకుముందుగాగాని ముగింపబడును.

ఈ బ్యాంకు 1929 సం॥ములో డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిచే స్థాపింపబడి దినదినాభివృద్ధి చెందుచున్నది.

శ్రీ రాజాసర్ రావుస్వేతచలపతిరామకృష్ణ రంగారావు బహద్దరు కె. సి. ఐ. ఇ. బొబ్బిలిరాజావారు మా బ్యాంకుకు డైరక్టరుగా నుండి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడుటకు అంగీకరించిరని తెలియజేయుటకు ఎంతయు సంతసించుచున్నాము.

ఉద్దేశ్యములు:—ఇట్లు మూలధనం పెంపుచేయుటవలన కనీసం రు 5,75,000/-ల చెల్లించబడిన మూలధనం సేకరించి యీ బ్యాంకును రిజర్వుబ్యాంకుయొక్క షెడ్యూలులో చేర్పించుకొనుటకు అర్హత సంపాదించవలెననియూ, తద్వారా బ్యాంకుయొక్క వ్యాపారము బాహుళ్యపరచవచ్చుననియూ డైరెక్టర్లు అభిప్రాయపడి యీ వుద్యమమునకు పూనుకొనిరి.

డివిడెండు:—1943 సం॥మునకు నూటికి రూ. 5/-ల చొప్పున ఆదాయపుపన్ను లేకుండా డివిడెండు పంచిపెట్టబడెను.

డైరెక్టర్ల అర్హత:—రూ. 1000/-లకు తక్కువగాని చెల్లింపబడిన విలువగల వాటాలను తనపేర రిజిస్టరుకాబడిన ప్రతి వాటాదారు డైరెక్టరు పదవికి అర్హులై యుందురు.

బ్రోకరేజి:—అధికారము పొందబడిన ఏజంట్లకు బ్రోకరేజి యివ్వబడును. షరతులకు వ్రాసిన బడయగలరు. యిందుకు సంబంధించిన యితర వివరములకు మాకు వ్రాసిన బడయగలరు. పేరు దరఖాస్తుఫారములు, ఇండియన్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలలోను, మా బ్రాంచీలలోను దొరకును.

డైరెక్టరులు:

శ్రీ రాజాసర్ రావుస్వేతచలపతిరామకృష్ణ రంగారావుబహద్దర్, కె. సి. ఐ. ఇ. బొబ్బిలిరాజావారు.

శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణ షాహుకారు, బ్యాంకరు అండ్ మర్చెంటు, బందరు.
శ్రీ మిద్దె మునిస్వామినాయుడు, బందరు.
శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఎం. ఎల్. ఎ., బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరుజిల్లా.
శ్రీ పొట్నూరి స్వామిబాబు, నరసన్నపేట, విశాఖపట్నంజిల్లా.
శ్రీ పిల్లారిశెట్టి వెంకటసుబ్బారావునాయుడు, బందరు.
శ్రీ కె. వి. శ్రీనివాసన్, బందరు.
శ్రీ రాజా కందుకూరి సూర్యప్రకాశ భూషణరావు, అడ్వొకేటు, నరసాపురం.
శ్రీ భోగరాజు వేంకటరత్నం.

బందరు, 5-6-44.

భోగరాజు వేంకటరత్నం, శెక్రటరి.

ఐదవ ఆర్యవైశ్య కవిపండిత పరిషత్తు

వనమా వెంకటరమణశుష్తగారి స్వాగతోపన్యాసం

"ఈ ఆర్యవైశ్య కవి పండిత పరిషత్తు 1934 లో మహానంది క్షేత్రమున నిర్మించినది 1939 లో మచిలీపట్టణమునందు దీని కొక రూపు మేర్పడినది. 1940 లో మదరాసునందు రావుబహాదూర్ బచ్చు పాపయ్య శ్రేష్ఠిగారు పరిషత్తును బలపర్చక ముగ నొనరించి చిరకీర్తి గడించినారు.

మన యాంధ్రవాఙ్మయమును సింహావలోకన మొనర్చినచో మూడు విధములుగ విభజింపవచ్చును. అందు మొదటిది సంస్కృత గ్రంథానువాదరూపము, రెండవది ప్రబంధమయము, మూడవది ప్రస్తుతము చిత్రవిచిత్ర రూపములగ నడచు స్వతంత్ర స్వరూపము. తొలిదానిలో నన్నయ, తిక్కన, యెఱ్ఱాప్రెగడ, పోతన, శ్రీనాథుడు మొదలగువారు ముఖ్యులు. రెండవ దానిలో పెద్దన, కృష్ణరాయలు, రామరాజభూషణుడు, ముక్కు తిమ్మన, తెనాలిరామకృష్ణుడు మొదలగువారందఱు వేసిన చేరులు. మూడవదానిలో కందుకూరి వీరేశలింగంపంతులు, గిడుగు రామమూర్తిపంతులు, పానుగంటి, చిలకమర్తి, శ్రీపాద, తిరుపతికవులు మొదలగువారు ప్రముఖులు.

ఆధునికాంధ్ర వాఙ్మయమున నవలలు, నాటికలు, కథానికలు, ఉన్నతస్థాన మాక్రమించుచున్నవి ప్రాచీన కావ్యములతో బోల్చిచూచినచో ఈనాటి పెక్కు కావ్యములందు ధారాశుద్ధి చాల తక్కువనియే చెప్పవచ్చును. ధారాశుద్ధి కలిగిన కావ్యము సహృదయ హృదయాహ్లాదకమగును. కొలదిసేపున మన దేశమునందు ఆ గ్లాపాశ్చాత్యమోహము హెచ్చినకొలదియు దేశీయులకు స్వభాషాభిమానము సన్నగిల్లినది స్వభాషాభిమానమే లేనివారికి స్వదేశాభిమాన ముండునట కల్లకదా! కావుననే యాంధ్రగ్రంథములు మిక్కుటముగ నభివృద్ధించుట కవకాశము లభించుటలేదు. కేవ సారస్వతారాధకులిప్పటికైనను మాతృభాషయందు దుర్దేశాభావమును విడనాడి, సంస్కృతాంధ్రములకు నిరూపణజ్ఞాన మార్జించి, ప్రాచీన కవుల మార్గమెఱిగి, కావ్య పరమార్థమును గుర్తించి కావ్యవిశారదులకును గడంగినచో వారికి లోకము జోహారు లాచరింపక తప్పదు.

మా మండల సాహిత్యము

'ఆంధ్రావళి మోదముబొందు' భారతమును పదునేడు పర్వము లాంధ్రీకరించి కవిబ్రహ్మ యని ఖ్యాతిగాంచిన తిక్కనసోమయాజి మండలము పుట్టినిల్లు. అరణ్యపర్వ శేషము నడమానముగ నాంధ్రీకరించి కవిత్రయమునం దొకడై యాంధ్రుల కాదర్శమూర్తియైన, ఎఱ్ఱాప్రెగడ మావాడే శ్రీనాథుడు, పుష్పగిరి తిమ్మన, కంకంటి పాపరాజు, గోపీనాథుని వేంకటకవి, అతుకూరి మొల్ల, నెల్లూరి వీరరాఘవకవి వతంసు లెల్లరును మా మండలీయులే!

శతాధిక గ్రంథకర్తలును, సంస్కరణోద్యమ స్థాపకులునగు కీ॥ శే॥ రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు గారు మా మండలములోని వారే ప్రతాపరుద్రీయము వంటి యద్వితీయ రూపకమును రచించి, శతాధిక గ్రంథముల నవదంచియు, వ్యాకరించియు విఖ్యాతి గాంచిన బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రులవారు మా కెల్లవారికి, కళాప్రపూర్ణ, కావ్యకళాప్రపూర్ణ, జనమంచి శేషాద్రిశర్మగారు, 'కవితలకి' కాంచనపల్లి కనకాంబగార లీమండలీయులే!

మన యార్యవైశ్యులలోను కవితేరులని పేరొందిన ప్రముఖులు మా మండలమున లేకపోలేదు అందులకు 'భగవద్గీత' యనువిశిష్టుల తెలిసిందె విశ్వవిఖ్యాతులయిన 'ఆనందకళానిధి' బచ్చు పాపయ్యశ్రేష్ఠిగారు, గుణ్ణం గోవిందయ్యగుప్తగారు, కనకశోర, జవ్వాది సుబ్బరాయగుప్తగారలే తారార్కాణము పరవసముగ వినమ్రత్వభావముతో పద్యముల వ్రాయగలిగి, గత పరిషత్తునందు సన్మానమందుకొనిన శ్రీ శిఖాకొల్లి సురవయ్య శ్రేష్ఠిగా రీరామన్మాన్యమున కానరాకుండుట నాకు మిక్కిలి విచారకరముగ నున్నది. నీరి మనగణము వలన మా మండలమునకు తీరనిలోటు వాటిల్లినది.

మనకవుల కర్తవ్యము

ఇతర సంఘములందు వలెనే మన సంఘమునందును పరవసముగను, సర్దుబాటుగను, కావ్యముల రచించు మహాకవులు నానాటి కభివృద్ధి చెందుచుండుట ముదావహము. సంస్కృతాంధ్రాంగ్లములందు చక్కని వాఙ్మయము నార్జించి, గ్రంథములను, గ్రంథకర్తలను వ్రాసిన పండితులును, నటశేఖరులు, సిద్ధాంతులు, గాయకులు, చిత్రశిల్పులు, మిక్కిలి విద్యాప్రవీణులు మన సంఘమున నేటికాలమున పెక్కురు కానవచ్చుట మనసంఘాభివృద్ధి కెంతయు నభిమానకము. ఆర్యవైశ్యులలో ధనాఢ్యులకు గాని, విద్యావ్యక్తులకు గాని లోపములేదు. కాని విచక్షణ కొంత మందమని చెప్పినచో నెవరును కినుకనొందకుండ లేరు అట్టివారు తమ కర్తవ్యమును గుర్తెరిగి పండితులు, కవులు మొదలగు కళాపారకుల నచితరీతిని సన్మానించుచు తమ ద్రవ్యమును సద్వినియోగమొనరించి చిరకీర్తి నార్జింపుగాక. కవి పండితులును నానాటికి తమ యుత్సాహము నినుమడింప లోకశ్రేయస్సును, సంఘోన్నత్యమును. ప్రాచీనకవి మార్గమును చక్కగ గుర్తించి సంఘ దేశాభివృద్ధి కరములగు రచనలసాగించి ధన్యులయ్యెదరుగాక;"

కురిచేడు ఆర్యవైశ్య సభలు

(మా ప్రత్యేక విలేఖరి)

కురిచేడు: యావద్భారత ఆర్యవైశ్య మహాసభలకై ఇచట విపులమైన ఏర్పాట్లు గావింపబడినవి. ప్రత్యేకంగా పెద్దపందిళ్లు నిర్మింపబడినవి. వివిధప్రాంతములనుండి వైశ్యప్రముఖులు మహాసభల కరుదెంచిరి. అఖిలభారత ఆర్యవైశ్య యువజనసభకు కొల్లా కాశీవిశ్వనాథంగారును, నెల్లూరుమండల ఆర్యవైశ్య మహాసభకు మద్రాసు డిప్టీమేయరు పి. యస్. భాస్యంశెట్టిగారును, అఖిలభారత ఆర్యవైశ్య మహిళా మహాసభకు శ్రీమతి చుండూరు రత్నమ్మగారును, కవిపండిత పరిషత్తుకు ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారును అధ్యక్షత వహించుటకు ఇచటికి విచ్చేసియుండిరి. సభామందిరమంతయు వైశ్యపతాకములతోనూ, పచ్చతోరణములతోనూ అలంకరింపబడియున్నది.

అఖిలభారత ఆర్యవైశ్య మహిళామహాసభ



స్వాగతోపన్యాసం

అధ్యక్షురాలిని, సభా ప్రారంభకురాలిని, తదితర ప్రతినిధి రాండ్రను, సభికులాంధ్రను ఆహ్వానించుచూ శ్రీమతి కోటా సీతాదేవిగారిట్లు ప్రసంగించిరి

స్త్రీ గృహమునకు యజమాని. కుటుంబ గౌరవము కొంతలపై నాధారపడియున్నది. కుటుంబార్థహరణమున పురుషుడు కన్నను స్త్రీయే ఎక్కువగ బాధ్యత వహింపవలసియున్నది. స్త్రీలేని గృహము కళారహిత మని ప్రత్యేకముగ చెప్పనవసరములేదు స్త్రీ యుండినచో నట్టవని సయితము కళకళ లాడుచుండును. అట్టి స్త్రీలను నేటి కాలమున స్వాతంత్ర్యముగాని కుటుంబమున తగినగౌరవముగాని లేకుండుట మిగుల లజ్జాకరము. స్త్రీలను స్వాతంత్ర్య విరహితుల గావించి, వారి మనస్సును కష్టమునకులిగించుట కుటుంబాభివృద్ధి కంతరాయమని తలంపవలెను.

స్త్రీల విధ్యుక్తధర్మము

కుటుంబపోషణ, శిశుపోషణ, శిశుశిక్షణ, భర్తృసేవ మొదలగునవి స్త్రీలకు విధ్యుక్తధర్మములు. కసిపెంచుట, గృహనిర్వహణము మొదలగునని నీచమైనవిగన, పురుషులతో సమానముగ విద్య నార్జించి యుద్యోగములను జేయుట గౌరవప్రదమని యుండుకు సోదరీమణులు చెప్పగా వినియున్నాను. కాని ఎంత యోచించినను నా కాభావము సమంజసములని తోచుటలేదు. కిడ్డలకనుట, పెంచుట, స్త్రీలకు వైపర్గిధర్మము. స్త్రీ ప్రసవించగనే శిశోత్పత్తి అనుటయే దానికి తార్కాణము. పసుపత్నులయందు సయితము శిశుసంరక్షణ మయమున తల్లులెట్టి శ్రద్ధవహించుచున్నవో సూక్ష్మబుద్ధులకు తెలియని విషయము కాదు. అట్టి ప్రకృతిసిద్ధధర్మమును పరిత్యజించి, తుదకు నిరుపయోగములగూడ కూలివారికప్పజెప్పి సేవకావృత్తికై ప్రాకులాడుట భారత నారీమణుల కుచితము కాదు. బాలబాలికలలో సత్పన్నములగు అభిరుచులకు తల్లియే చాలవరకు కారణభూతు లౌనవచ్చును, దేశ, జాతి, మత, సుఖభద్రతల్నియు బాల, బాలికల శిక్షణపైనే ఆధారపడియున్నవి. ప్రస్తుతము మనదేశమున దేశ, మత, జాతి ద్రోహముగావించువా రెక్కడుగ కానుపించుచున్నారు పూర్వకాలమున ఛత్రపతి శివాజీమహనీయుడు మతద్వేషుల చుండాడి దేశ, మతముల కాపాడుటకు నాతని తల్లియగు జీజియాబాయి బాల్యశిక్షతోపదేశములే కారణములగుట అందరెరిగిన విషయమే. ప్రతి తల్లియు జీజియా బాయి మార్గముగ నుంచుకొని శిశుపోషణ మొనర్ప యత్నింపవలెను. అదియే మన దేశ దాస్య విమోచనా పథము.

రాజకీయములు

స్త్రీలు లేనిదే ఏకార్యముగాని రాణించదు. రాజకీయములందును స్త్రీలు మనుగడుగామనుమోచించవలసియున్నది. ఈ కర్తవ్యము నిరూపించక పూర్వము మొన్నమొన్ననే విడుదలయయిన గాంధి మహాత్ముని యారోగ్యముకొరకు మనము ముందుగా ప్రార్థించుదము.

స్త్రీ సాంఘికాచారములు

ఆదిలో, అప్పటి పరిస్థితులలో స్త్రీ సాంఘికాచారముల నియమించుటలో మన సంఘము ఆచరించవలసిన నీతులు, నియమములు, ఆచారములు, పురుషులే ఏర్పరచి గ్రంథస్థము చేసినారు. అందుచేత ఆ రోజులలో వ్రాయబడిన ఆ గ్రంథములు పక్షపాతగా స్త్రీ తన భాగ్యతిని సంఘములో ఎట్లు నిర్వహించవలెనో నిరూపించినది.

అని అప్పటికాలపు ఎంతటి ఆదేశమును జూచిదినను, యిప్పటికవి పనికిరావు. ఆ భావములు మారినవి. అన్నిసంఘములలోను ఆ భావములు, తారుమారగుచున్నవి. వారి హృదయముల గూడ నేడు మనయెడ వికాశవంత మగుచున్నవి. ధార్మికదృష్టితో గూడుకొను మనస్వేచ్ఛకు పరిధులుతెగలుటలేదు. మన బాలికలను ధారాళముగా విద్యాలయములకే గాదు, కళాశాలలకు, గురుకులములకు, విదేశములకు సహితము పంపుచున్నారు. బాల్యవివాహనిషేధచట్టము అమలులోనికి వచ్చి బాల్యవివాహములన, కొంతవరకు రూపుమాపినది. యువతులు యుక్తవయస్సునచ్చినమీదటనే బాహాటముగా వివాహములాడుచున్నారు బాలవితంతువులు చిరునవ్వుతో పునర్వివాహములు జరుపుకొని ఆనందించుచున్నారు. పూర్వపు సాంఘికాచారములు ఈ విధముగా కొంతవరకు కొంచరిలో తారుమారగుట శుభసూచకము. అన్నికులములలో మన వైశ్యకులమే వితంతువివాహవిషయములో ముందుజవేయగలిగినదని చెప్పుటకు గర్వించుచున్నాను.

స్త్రీలే సంఘోన్నతికి ముఖ్యమయిన ఆధారము. సంఘములో ఎట్టి మంచి మార్పులు కలుగవలె ననినను పురుషులతో డ్వాటుగూడా అవసరము.

మనలో కట్నాలబాధ మరియొకటి ఇందుకు బాధ్యులు భాగ్యవంతులు. ఇట్టి అకార్యములవలన నీదవాగు బహుబాధపడుచున్నారు. కనుక మన స్త్రీలు యీ విషయములో ఆందోళన చెంది యీ కట్నముల బాధను తొలగింపవలసియున్నది.

దుహితోద్యమము-రాజకీయములు

మన దేశము ప్రపంచములోని అన్ని దేశములకంటె వెనుకబడియున్నది మహిళోద్యమము గూడా ఆ విధముగానే యున్నది మనకు స్వాతంత్ర్యము లేకపోవుటయే యిందులకు కారణము స్వాతంత్ర్యముకొరకు మనము ఉద్యమము లన్నియు ప్రోత్సహించబడును. మనము ప్రపంచ వ్యవహారములలోను, దేశీయ వ్యవహారములలోను ఒక ప్రత్యేకస్థానము సంపాదించి, మానవ సంఘమును యెదుర్కొనే వివిధ సమస్యలను పరిష్కరించి, శాంతి భద్రతలు నెలకొనేటట్టు తోడ్పడగలుగుదును.

రాజకీయములు - మతములు

రాజకీయములలో మతములకు స్థానము లేదు మతములు ద్వేషభావములతో గూడుకొన్నయెడల రాజకీయాభివృద్ధికి భంగమును కలిగించును. ప్రస్తుతము మతాభిమానములకు చోటిచ్చుక భారతదేశాభివృద్ధికి ఏకోన్ముఖులమై ఏకీభావముతో పనిచేయవలసియున్నది

మన భారతజాతి దాస్యశృంఖలములతో బంధింపబడినదని మీకు నేడు క్రొత్తగా జెప్పక్కర్లరేదు. భారతజనని బంధవిముక్తికై మన స్త్రీలధర్మ మెంతకరకు గలదు? స్త్రీలు ఎన్నడును పురుషులన్న యీ మహాయుద్ధ మములో వెనకడుగు వేయలేదు. సత్యాగ్రహసమరములో వేలకొలది స్త్రీలు త్యాగముచేసి కార్యరంగమున దుమికిరి. గాంధిమహాత్ముని సంకల్పమాత్రమున మన దేశమున నిప్పుడెందరో వీరనారీమణులుగానపించుచున్నారు. జాతీయోద్యమము మన స్త్రీల సాంఘికశక్తిని పూర్తిగా మార్చి మహిళోద్యమమునకు తోడ్పడినది.

విద్య

స్త్రీలలో విద్యాప్రచారము చేయవలసిన అవసరము చాలా కలదు. నిరక్షరాస్యత నిర్మూలనము చేయనిచో దేశమునకు సంఘమునకు గొప్ప అపకారము జరుగును. మొత్తము స్త్రీలలో నూటికి యిద్దరే చదువుకున్నవారున్నప్పుడు వైశ్యులలో మాత్రము ఎందరుందురు? ఈ విషయములో మన సంఘము చాలా నిర్లక్ష్యముగా నున్నది.

జాతీయవిద్య - విద్యాలయములు

మన పుత్రికలకు సాహిత్యము, సంగీతము, గృహపరిశ్రమలతోబాటు గుర్రపుస్వారి, బాణా, కత్తిసాము, ఈత మొదలగునవి గూడ విధిగా నేర్పవలయును. ఆత్మరక్షణము చేసికొనుటకును, దుష్టులనెదుర్కొని మానప్రాణముల కాపాడుకొనుటకును ఇవి తోడ్పడును. బొంబాయి, మహారాష్ట్ర, గుజరాతు మున్నగు దేశములలో వనితాసమాజములలో స్త్రీలను ఈ విద్యలలో శిక్షితురాండ్రను జేయుచున్నారు. అట్టివి గమనించదే శ్రీ నాళం రామలింగయ్యగారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి యువతీవిద్యాలయము నిర్మించినారు. వారికంటె భాగ్యవంతమగు వైశ్యకుటుంబము లెన్నియో మనరాష్ట్రమున గలవు వారు తలచుకున్నచో యిట్టి చిహ్ననిర్మాణముల నెన్నియో స్వంతముగా స్థాపించగలరు. భగవంతుడు వారి కట్టి ఔదార్యము నిచ్చునాక!

సంగీతము-నృత్యకళ-చిత్రకళ

ఈ కళలను ముఖ్యముగా మన బాలికలందరకు నేర్పించినచో వాటివలన శారీరక, మానసిక, అభివృద్ధులు కలుగును. ఈ కళలు దేవత్వానికి సంబంధించినవి. ఏజాతి, తనవుత్కృష్ట భావములను వ్యక్తీకరించగల నాట్యమును సంగీతమును వృద్ధి చేసికొనునో, ఆ జాతి ఎక్కువకాలము జీవించియుండును.

పరిశ్రమలు

పూర్వకాలమున ప్రపంచ రాజ్యములలో ఉత్తమముగా నుండిన మన భరతఖండము నేడు కాలవశమున దరిద్రదేవతకు ఆలయమై మన ప్రజలు వస్త్రములు లేక, తినుట కన్నము లేక దిక్కుమాలినవారయినారు.

ఇట్టి తరుణమున గృహ పరిశ్రమలు వృద్ధి చేసికొన్నచో బీదలకు జీవనోపాధిగలిగి, దీనదశ తొలగును. కావున దేశీయవస్త్రములను మన ముపయోగించుచు, మన పురుషులను ప్రోత్సహించవలసియున్నది.

ఆరోగ్యరక్షణము

పురుషులకంటె స్త్రీల కారోగ్యము ఎక్కువ ఆవశ్యకము స్త్రీ తల్లిగాకూడ నుండును. తల్లిగా సంతానము గనుటతో విధి పూర్తిగాదు. కావున మన స్త్రీలు తమ పిల్లల ఆరోగ్యరక్షణమును గూర్చి యెక్కువ శ్రద్ధ వహించవలయును.

ఆంధ్రరాష్ట్రము

భారతస్త్రీలు స్వాతంత్ర్యముకొరకు, ఎంత త్యాగము చేసినో ప్రపంచమంతయు తెలిసికొనదగియున్నది. వారిలోవుండే త్యాగదీక్షను, స్వాతంత్ర్యకాంక్షను, ప్రశంసించినది. మన ఆంధ్రస్త్రీలు అనిధిమానమే రాష్ట్రస్వాతంత్ర్యమునకు పురుషులతోపాటు సమానముగా పోరాడవలసియున్నది. రాష్ట్రసంపాదన ఉభయులకు సమానముగ కలదు స్త్రీలు దేశస్వాతంత్ర్యం కొరకు చూపిన త్యాగమునే రాష్ట్రసంపాదనకుకూడా చూపవలసియున్నది. రాష్ట్రసిద్ధిలవల స్త్రీలకు విద్య, ఆర్థికపరిస్థితులు, నిరుద్యోగసమస్య మున్నగునవి పరిష్కరింప బడగలవు రాష్ట్రసిద్ధికొరకు మేమిటేల మదరాసు గవర్నరుగారిని సందర్శించినపుడు వారిచ్చిన సమాధానము నిరుత్సాహకరముగా నున్నది. ఏ వుద్యమమైనను ప్రజాశక్తిమీదనే ఆధారపడియున్నది ప్రజాశక్తియే జీవిత సమస్యలను సృష్టించగలదు. ఈ మహాశక్తియే రాజ్యాంగములను నిర్మాణము జేయుచున్నది. ఇందులకు తీవ్రసంకల్ప మవసరము.

వాసవి

వాసవికన్య మనకుల దేవత. గుర్జార్లు డను విష్ణువర్ధనభూపతి ఆమెను మోహించి తెరబట్టనెంచినను. తన దేహమును వానివశముజేయక సత్యాగ్రహ మొనరించి, అగ్నిగుండమున నాహుతియయ్యెను. దుర్మార్గుడను రాజుతో సేకీభవించక, శాంతముతో యీమె యొనరించిన త్యాగము, స్వధర్మదీక్ష మన కాదర్శము. మన జాతి ఈమెను బోలు పుత్రికామణులను గాంచి ధన్యత నొందుగాక.

కాంగ్రెసు - అహింస

అహింసతో గూడుకొనిన కాంగ్రెసు ఉద్యమము అతిపవిత్రమైనది. మహాత్ముడు సారథిగానున్నప్పుడు అందుకు భిన్నమెట్లగును? కాని కొందరు వక్రబుద్ధులు నవలంబించి, కాంగ్రెసునకంటగట్టి మహాత్మునకు ద్రోహముచేయుదు మన్నారని చెప్పుటకు సిగ్గుపడుచున్నది దేశసేవకుల మని ప్రకటించుకొను కొందరు స్వార్థమునకు గురియై దేశమును అధోగతిలోనికి దెచ్చుచున్నారు

నేను ఏలూరు మునిసిపల్ చెయిర్మనుగా నున్నదినములలో ప్రారంభములో అనుభవము తక్కువగుటవల్ల, సంప్రదాయము క్రొత్తయగుటవల్ల నూతన విషయముల గ్రహించుటకే చాలాకాలము పట్టినది. ఆ దినములలో ప్రజల కెంతయో మంచి చేకూర్చవలెనని మంచిని చేశాను. నా జీవితము అట్టి ప్రజాసేవకు ధారబోయవలెనని. ధారపోసితిని పన్నులు తగ్గించితిని. అక్రమముల నివారించితిని. ప్రజలకు ఎన్నియో మేర్పాట్లు చేసితిని. బాటికాపాళాలల కెగి తేసి పలహారాలు పెట్టుచుండెడివి.

సోదరీమణులారా! కొకమనవి

మన పూర్వచరిత్రను ఒక్కసారి స్మరించిన భారతనారీమణులు సమస్తవిద్యలలోను, మహోత్కృష్ట స్థానములను నలంకరించినట్లు చరిత్ర చాటుచున్నది జ్యోతిషము, వేదాంతము, రాజ్యాంగము, ధనుర్వేదము, సంగీతము, సాహిత్యము, కళలు మున్నగు సమస్త శాస్త్రములలోను మన స్త్రీలు అగ్రస్థాన మలంకరించినట్లు స్పష్టపడుచున్నది. మతిమంతులును, మనధర్మమునకును, మనకళలకును, పరిశ్రమలకును రాజాశ్రయములేనందున ఇట్టిస్థితి గలిగినది ఇప్పుడు మనస్త్రీలలో నూటికి ఇద్దరే చదువుకొనినవారు. కావున లేదండ్రులు తమ పుత్రికలకు ఉన్నతవిద్యనభ్యసింపచేయుట తమ భాగ్యతగా నెంచవలయును.

యుద్ధము-మహాత్మునిపిలుపు మనతోడ్పాటు

కాంగ్రెసువారు జపానువారిని ఆహ్వానించుమన్నారని కొందరు దేశద్రోహులును, బ్రిటిషువారును మనదేశములోను, అమెరికా మున్నగు దేశములలోను చాటుచూ విరివిగా దుష్ప్రచారము చేయుచున్నారు. అది సరియయినది గాదు. మేమవలంబించిన సత్యాగ్రహము పాలిత పాలకుల మధ్యగల రాజ్యరిధాన భేదభావములేగాని బ్రిటిషువారియందు ఈర్ష్య ప్రధానముగా అవలంబించినది గాదు. జపాను యుద్ధములో బ్రిటిషువారికి అంత్య విజయము కలుగుటకు యెట్టిసందేహమును లేదు. అట్లనే మాసత్యాగ్రహములో అంత్య విజయము మాదే యగుటకును యెట్టి సందేహమును లేదు.

మహాత్ముడు విడుదల యయినాడు. మహాత్ముని పిలుపు త్వరలో రావచ్చును. అవసర మగుచో యీ ప్రపంచయుద్ధమున మన వీరనారీమణుల సహాయముగూడ పూర్తిగా కలగును. మహాత్ముడు అనుమతినిచ్చుచో మనమందరము మనయథాశక్తిని వాలంటీరులుగా చేరి యీ మహాయుద్ధమున పాల్గొనవలసివచ్చును. మన వీరులకు ఆహార పదార్థములు సేకరించుట, వండుట, యుద్ధవీరులకు ఆరోగ్యసేవ మున్నగునవి అన్నియో మన సహాయముతో నెరవేర్చవలసియున్నది.

అఖండగౌతమీ పుష్కరోత్సవములు

విజ్ఞానసభలు - రాజమహేంద్రవరము

బసలు, భోజనములు ఏర్పాట్లనుగురించి

పుష్కరమునకు వచ్చేజనుల ఉపయోగంనిమిత్తం విజ్ఞానసభవారు యీక్రింద నదహరించిన యేర్పాట్లు, రాజమండ్రి సీతంపేటలో చేసియున్నారు. వంటకానుండదలచినవారికి విడిగా గదులు (అద్దెరోజుకు రు 2/-) కుటుంబములతో నుండదలచినవారికి 2 గదులు 1 వసారాతోకూడిన వాటా (అద్దెరోజుకు రు 4/-) భోజనసదుపాయములు వేరుగా అచ్చటనే చేయబడియున్నవి.

బోర్డింగు లాడ్జింగు సదుపాయములు కావలసినవారు ముందుగా పైనయాడ్రస్సు పంపించి రిజర్వు చేసుకోవలసియుంటుంది. తబిళ్లకై సెక్రటరీగారి తెలుసుకోవలసియుంటుంది.

షరా: విజ్ఞానసభలవిషయమైన వనికి సహాయపడగలందులకున్ను గౌతమీ విద్యాపీఠమను వసంస్థను స్థాపించుటకు ప్రయత్నించుటకున్ను విజ్ఞానసభవారు యీయేర్పాట్లను చేసియున్నారు. కాబట్టి దయయుంచి యెల్లరున్నూ పేట్రాటికిక్కట్లను (రు 10/-) గాని దెలిగేటు టిక్కెట్లనుగాని (రు 5/-) పుచ్చుకొనిన్ని యీఉద్యమములను జయప్రదముగా జరిపించి తోడ్పడగలందులకు మిక్కిలి కోరదమైనది.

కాంచ్రేగుల జగన్నాథరావు, గోపాలరావు,
సెక్రటరీ & ట్రజరరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ముఖ్యమైన నోటీసు

1944 గోదావరి పుష్కరము

యుద్ధపరిస్థితులవలన ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు 1944 జూలైనెలలో జరుగు పైఉత్సవసందర్భమున స్పెషల్ ట్రెయినులు యేర్పాటుచేయజాలనందుకు విచారించుచున్నారు. రైల్వేరేట్లలో తగ్గింపుగూడ చేయబడవు.

రైలుబండ్లు అన్నిటిలోను ప్రజలు క్రిక్కిరిసి ప్రయాణము చేయుచున్నారు. కాబట్టి పై ఉత్సవమునకు ప్రయాణము మానుకొనవలసినదిగా ప్రజలను కోరదమైనది.

మద్రాసు, 15-5-44

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విమర్శించి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

ఈశ్వర గనోక్నోల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Edited, Printed & Published bp S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.

అధ్యక్షోపన్యాసం

అఖిలభారత ఆర్యవైశ్య మహిళా మహాసభ 14 వ మహాసభ కధ్యక్షతవహించిన శ్రీమతి చుండూరు రత్నమ్మగారు దేశ కాలపరిస్థితుల సమగ్రముగ సమీక్షించి ప్రస్తుతం స్త్రీల కర్తవ్యమును గురించి చక్కని హెచ్చరిక గావించిరి. అధ్యక్షోపన్యాసం కండి ప్రధాన భాగములు క్రింద ప్రచురించుచున్నాము

ప్రపంచ మంతయు నేడు యుద్ధాగ్ని జ్వాలలచే నిండియున్నది. నాగరికత ఇంతగా యభివృద్ధి జెందిన యీ యుగములో మానవసంఘము హాయిగానుండుటకు బదులు క్షణక్షణము మృత్యువును ఎదుర్కొనుచున్నది నాగరికతకు ఫలితముగా బయలుదేరిన యంత్రములు మానవ సంహారమునకిప్పుడు వినియోగింపబడుచున్నవి. మన హిందూదేశము గూడా యీ యుద్ధమున కీడ్వబడినది. ఇది యిట్లుండగా ప్రభుత్వమునకును, కాంగ్రెసునకును సమాధానము కుదరలేదు. ప్రపంచసమస్య లటులుండ, మనభారత భావికాంతి ఎఱ్ఱబారక నిలకడగా నుండగలదోయని హృదయవేదనతో ప్రతి భారతవ్యక్తియు నిట్టూర్పు విడువవలసి వచ్చుచున్నది. వైశ్యనారీమణి శ్రీమతి కస్తూరిబాయి చనిపోయిన దుఃఖశోకాల మిది. ఆ దుఃఖముచే జనించిన కంటినీరు యింకనూ యింకలేదు. ఇట్టి పరిస్థితులలో నేడు మన మిక్కడ కూడి, మన స్త్రీ సాంఘికాదర్శముల నిరూపించుబాధ్యతనున్నాము. ఈ మహనీయ సమావేశములో మనకర్తవ్య మెంతకలదో కంజ పేయరాదు. స్త్రీలకు పట్టువలహెచ్చు. మనసును కరగించు అపూర్వశక్తి స్త్రీకి పెట్టిపాన్ము అను విషయము విస్మరింపరాదు. కాబట్టి స్త్రీలు రాజకీయములందును ముందంజవేసి పాల్గొనదగినవా రని ప్రత్యేకముగ మనవిచేయుచున్నానను. శ్రీమతి కస్తూరిబాయి గాంధి, సరోజినీదేవి, డా॥ అనిబిసెంటు, విజయలక్ష్మిపండిట్ మొదలగు మహాశక్తులు రాజకీయములలో బాల్గొని మనజాతికి ప్రత్యేకపథ్నె తెచ్చియున్నారు. ఇంతియె కాక ప్రస్తుత కాలమున పైనా, రమ్యా మొదలగు ఖండాంతరములందు అవసరమునబట్టి స్త్రీలు యుద్ధరంగమున కుదికి స్వదేశస్వాతంత్ర్య సంపాదనకై స్వప్రాణముల తృణప్రాయముగ నర్పింప సంసిద్ధులయుండుట మనకు తెలిసిన విషయమే కదా! కనుక స్త్రీలు పాల్గొనుటయే కాక వారి బిడ్డలకును పసితనమునసే అట్టి అభిరుచుల గల్పింపవలెను.

సంస్కరణములు

అనేక సంవత్సరముల ఫలితముగా నేటి కాలమున స్త్రీ పునర్వివాహములు నిరాటంకముగ సాగుచున్నవి. కాని యింకను పల్లెటూళ్లయం దక్కడక్కడ కొందరడ్డు పడుచుండుట విచారకరము. వరకట్నములు పరిహరింపని స్త్రీ పురుషు లేకగ్రీవముగ చెప్పుట కలదు కాని క్రియలయందు శూన్యము. కుమార్తెపెండ్లికి కట్నములు పరిహరించని, కుమారుని పెండ్లికి జేరములాడువారు కొద్దిగ నుండుటయే దీనికి కారణము. స్వలాభపరాయణులై ముక్కుపచ్చలారని తమ బాలికలను పూడుకొట్ల ముసలయ్యలకిచ్చి ముడివేయు కఠినహృదయులు పెక్కురు ఇంకను మన సంఘమందున్నారు. కాని ప్రతి సంస్కరణమందును స్త్రీల తోడ్పాటవసరమను విషయమును మరువరాదు.

సోదరీమణులారా!

మనపై జెప్పిన అన్ని విషయములకును విద్యప్రధాన కారణము. అది లేకున్న పైన జెప్పినవన్నియు నీటిపై వ్రాతలగును. విద్య అన్న పదమునకు, చదువుట, వ్రాయుట అని మాత్రము మీ రర్థము చేసికొనకుడు. పిల్లలు తమ తల్లుల వలన నేర్చుకొను విషయములు, ఆచారములు, వారు స్వయముగ చూచి నేర్చుకొను విషయములు, పాఠశాలలో గురువులు నేర్పు శిక్షణ మొదలగునవన్నియు విద్య అనియే గ్రహింపవలెను. కాబట్టి మన సంఘము బాగుపడి సర్వతోముఖముగ నభివృద్ధి కాంచవలయునన్నచో మన సంఘములో చక్కని విద్య వ్యాపింపవలెను. అప్పుడు కాని మనలోపములు సర్దుబాటు కాజాలవు విద్యాహీనురాలగు స్త్రీ తనపిల్లలకు సరియగు శిక్షణ యొసంగజాలదు. గృహపరిస్థితులను చక్కదిద్దలేదు. భర్తకు సత్కార్యములందు చేయూత యొసంగలేదు. కాబట్టి విద్యావిషయమై మన సంఘ మెక్కువగ పాటుపడవలెను.

సంగీతము-నృత్యకళ-చిత్రకళ

ఈ కళలను ముఖ్యముగా మన బాలికలందరకు నేర్పించినచో వాటివలన శారీరక, మానసిక, అభివృద్ధులు కలుగును. ఈ కళలు దేవత్వానికి సంబంధించినవి. ఏజాతి, తనవుత్కృష్ట భావములను వ్యక్తీకరించగల నాట్యమును సంగీతమును వృద్ధి చేసికొనునో, ఆ జాతి ఎక్కువకాలము జీవించియుండును.

పరిశ్రమలు

పూర్వకాలమున ప్రపంచ రాజ్యములలో ఉత్తమముగా నుండిన మన భరతఖండము నేడు కాలవశమున దరిద్రదేవతకు ఆలయమై మన ప్రజలు వస్త్రములు లేక, తినుట కన్నము లేక దిక్కుమాలినవారయినారు.

ఇట్టి తరుణమున గృహ పరిశ్రమలు వృద్ధి చేసికొన్నచో బీదలకు జీవనోపాధిగలిగి, దీనదశ తొలగును. కావున దేశీయవస్త్రములను మన ముపయోగించుచు, మన పురుషులను ప్రోత్సహించవలసియున్నది.

ఆరోగ్యరక్షణము

పురుషులకంటె స్త్రీల కారోగ్యము ఎక్కువ ఆవశ్యకము స్త్రీ తల్లిగాకూడ నుండును. తల్లిగా సంతానము గనుటతో విధి పూర్తిగాదు. కావున మన స్త్రీలు తమ పిల్లల ఆరోగ్యరక్షణమును గూర్చి యెక్కువ శ్రద్ధ వహించవలయును.

ఆంధ్రరాష్ట్రము

భారతస్త్రీలు స్వాతంత్ర్యముకొరకు, ఎంత త్యా